VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టరు నెం. A 203

సంపుటి 11 | విజయవాడ • 14 మార్చి 1962 • బుధవారం | సంచిక 336

సిమ్మెంటు ధరల విషయమై గట్టి విధానం అవసరమని లోక్‌సభ అంచనాల కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, మార్చి 13

దేశంలో తయారయ్యే సిమ్మెంటుకీ, విదేశాలనుండి దిగుమతి అయ్యేదానికీ కూడా ధరలను నిర్ణయించడాన్ని అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం గట్టి విధానాన్ని అనుసరించాలని లోక్‌సభ అంచనాల కమిటీ ఒక సూచన చేసింది. ఈ విషయమై గతంలో తాను చేసిన సిఫార్సులకు ప్రభుత్వపు సమాధానాలు ఏమీ ఉపయోగకరంగా లేవన్నది.

'విశాలాంధ్ర' పత్రిక చందా వివరాలు

	ఏజంటుద్వారా	బోనుద్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14 00 ...	15 00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

భారత రైల్వేలకు 1962-63లో 13.16 రు. కోట్లు నికరలాభం

లోక్‌సభలో రైల్వేబడ్జెట్‌పై శ్వేతపత్రం ప్రవేశపెడుతూ శ్రీ జగ్‌జీవన్‌రాం వెల్లడి

దివాళాస్థితిలో ఉన్న నదీలోయ ప్రాజెక్టులు

రోజువారీ ఖర్చులకుకూడా ఆదాయం రావడంలేదని ఆర్థిక పరిశీలకసంఘ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 13

అనేక నదీలోయ ప్రాజెక్టుల రాబడి చాలా తక్కువగా ఉంటున్నదనీ, జువారీరో నిర్వహణ ఖర్చులకుకూడా సరిపోయే విధంగా రాబడివుండటంలేదనీ, ఎక్కువ ప్రాజెక్టులలో వడ్డీలు చెలించడానికి కూడా ఆదాయం రావడంలేదనీ మూడవ ఆర్థిక పరిశీలన సంఘం తన నివేదికలో విమర్శించింది.

ప్రతి రాష్ట్రంలో ప్రసుతం ఉన్న పన్నుల విధానాన్ని, ఇంకా పన్నులు విధించడానికి గల అవకాశాన్ని పరిశీలించడానికి ఒక స్వతంత్ర పరిశీలక సంఘాన్ని నియమించాలనికూడా ఆర్థిక పరిశీలనసంఘం సిఫారసు చేసింది.

ప్రణాళికలవలన వివిధ రాష్ట్రాలలో ఆదాయానికీ, వ్యయానికీ మధ్యనుండే తేడాలను అంతరాన్ని, రాష్ట్రాల జాబితాలో ఉండే వివిధరకాల పన్నులు రేట్లను నిర్ణయించే విషయాన్ని ఈ స్వతంత్ర సంఘం పరిశీలించాలని సిఫారసు చేసింది.

కేంద్ర - రాష్ట్ర ఆర్థిక సంబంధాలలో తీసుకురావలసిన మార్పులను కూడా ఈ స్వతంత్ర పరిశీలన సంఘం పరిశీలించుతుంది. మూడవ ఆర్థిక కమిషన్ ఇంకా ఈ దిగువ సిఫారసులు చేసింది:

బహుళార్థసాధక ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం యిచ్చే రుణాలపై వాటిని తీసుకున్నప్పటినుండీ వడ్డీ వసూలుచేయరాదు వడ్డీలు వసూలు చేయడంవలన తిరిగి వాటిని తీర్చడానికి ప్రజలమీద ఎక్కువ పన్నులు విధించాలి. ఆయా ప్రాజెక్టుల తరహాను బట్టి, ప్రయోజనాన్ని బట్టి నిర్ణీతకాలం మూడు టోరియం ప్రకటించాలి

అనేక నదీలోయ ప్రాజెక్టులకు రాబడి ఏమీ రావడంలేదు. అఖరికి రోజువారీ ఖర్చులుకూడా కిట్టటంలేదు, ఎక్కువ సందర్భాలలో వడ్డీలు చెల్లించుకోడానికి కూడా డబ్బు సరిపోవడంలేదు. అయితే బహుళార్థసాధక ప్రాజెక్టులలోని విద్యుచ్ఛక్తి విభాగం వలన రాబడి వస్తుంది కనీసం కొంతమేరకు ఎక్కువ రాబడి కిట్టకూడదనే సూత్రం వలన తగు మోతాదుగానే ఆదాయముంది.

కొన్ని ప్రాజెక్టులు ఎంతమాత్రం లాభదాయకంగా ఉండకపోవడానికి కారణాలు: (1) నీటి పారుదల సౌకర్యాలను వినియోగించుకోవడానికి వ్యవసాయదారుల అయిష్టత, (2) గిట్టుబాటు కాని నీటి పన్ను వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల అంగీకారం.

తమ వ్యవసాయదారులకు అదనపు నీటి వసతులను ఉపయోగించుకోనే చైతన్యం కల్గించలేని రాష్ట్రాలకు, తగినంత నీటి పన్ను వసూలు చేసుకోలేని రాష్ట్రాలకు మరికొన్ని ప్రాజెక్టులు నిర్మించడానికి ప్రోత్సాహం యివ్వడమా, మానడమా అనే విషయం ఆలోచించాలి.

రాజ్యసభకు కమ్యూనిస్టు అభ్యర్థులు

కుమారన్, రఘునాథరెడ్డిగార్లు

హైదరాబాద్, మార్చి 13

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ పి. కె. కుమారన్‌గారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభనుండి రాజ్యసభకు జరిగేఎన్నికలో అభ్యర్థిగా నిలబెట్టటానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది. 11 వ తేదీనుండి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఇక్కడ సమావేశమౌతుంది. నేటి సమావేశానికి శ్రీ గోళి రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు.

న్యాయవాది శ్రీ కె. వి. రఘునాథరెడ్డిగారిని రాజ్యసభ ఎన్నికలో స్వతంత్ర సభ్యునిగా నిలపరాదని కూడా నిర్ణయించింది.

విజయవాడ ఉపఎన్నిక

విజయవాడ దక్షిణ నియోజకవర్గ ఉపఎన్నికలో శ్రీ కాటంరెడ్డి రాఘవోపాలరావుగారిని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా నిలబెట్టటానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశంలో నేడక్కడ నిర్ణయించారు.

ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిన కేరళ ప్రభుత్వం

శ్రీ అచ్యుతమీనన్ విమర్శ

త్రివేంద్రం, మార్చి 12

కేరళలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు పథకాలను అమలుజరపజాలదని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు. ప్రజాభిప్రాయాన్ని మన్నించి ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

కేంద్ర బడ్జెట్‌పై మూడురోజుల సాధారణ చర్చను ప్రారంభిస్తూ ప్రతిక్షణ ఉపనాయకుడు శ్రీ అచ్యుతమీనన్ ప్రభుత్వం తన ఖర్చు విషయంలో జాగ్రత్తవహిస్తూ, మంచి అజమాయిషీ తీసుకోవాలని ఈరోజు హెచ్చరికచేశారు ప్రణాళికలు పథకం గా, క్రమబద్ధంగా అమలుజరగడంలో ప్రభుత్వం తగుశ్రద్ధవహించాలనీ, కేంద్రం ఇచ్చే గ్రాంటులు మురిగిపోకుండా చూసుకోవాలనీ ఆయన అన్నారు. ద్వితీయ ప్రణాళిక అమలుజరిగిన విధానాన్ని శ్రీ తుంగా అంచనా వేస్తే భవిష్యత్తు ప్రణాళికలకు ప్రబోధకంగావుంటుందని అన్నారాయన గత సంవత్సరం వ్యవసాయం, పరిశ్రమలు, పశువులు, మత్స్య పరిశ్రమలకు సంబంధించిన ఖర్చు తిగ్గుటను ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇది ఆందోళన పడవలసిన విషయం అన్నారాయన.

రాష్ట్రంలో మూడవ ప్రణాళికను సక్రమంగా తియాయి చేయలేదని, వ్యవసాయానికి మిగిమిగిన ప్రాధాన్యత ఇవ్వనూ, పారిశ్రామికాభివృద్ధికి తగిన శ్రద్ధచూపలేదని ఆయన వాదించారు

పోయిన రెండు సంవత్సరాలుగా ఈప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై నిజానికి తన ఎన్నికలు ప్రజల తీర్పును సూచిస్తాయని ఆయన వక్కాణించారు

ముఖ్యమంత్రిపై రాయిని విసిరిన ఘటను గురించి మాట్లాడుతూ దానిని అందరూ ఖండించాలని, అందుకు బాధ్యులను శిక్షించాలని అన్నారు

రాష్ట్రంలోని శాంతి భద్రతలను గురించి పొరుగువర్గపారీ వారి విమర్శించడాన్ని ఆయన జుగుప్సకి తెచ్చాయి.

అచ్యుతమీనన్ తరువాతి సభలో శ్రీ బాలకృష్ణపిళ్లై (కాంగ్రెస్) శ్రీ సుందరం (కమ్యూ) శ్రీ బాలకృష్ణమీనన్ (పి. ఎస్ పి) శ్రీ నుని (ముస్లిం లీగు) తదితరులు మాట్లాడారు.

కమ్యూనిస్టు-ప్ర. పక్ష శాసనసభ్యుల సమావేశం

హైదరాబాద్‌లో మార్చి 15 న శ్రీ సుందరయ్యగారి ప్రకటన

హైదరాబాద్, మార్చి 12

కమ్యూనిస్టు - ప్రజాతంత్ర శాసనసభ్యుల విస్తృతసంఘటన సమావేశం హైదరాబాద్‌లో ఈ నెల 15 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు జరుగుతుంది కమ్యూనిస్టు శాసనసభ్యులంతా ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలి వీరు మార్చి 17 న జరిగే ఇండిపెండెంటు సభ్యుల సమావేశానికి కూడా హాజరుకావాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు కోరుతున్నారు.

ఇంఫాల్, మార్చి 12

ఔటర్ మణిపూర్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ రిషాంగ్ కీషింగ్ నేడు ఎన్నికైనారు ఈయనకు పోటీగా నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు.

రైల్వేకార్మికులకుగాని, ప్రయాణీకులకుగాని అదనపు సౌకర్యాల ప్రస్తావన శూన్యం

న్యూఢిల్లీ, మార్చి 18

1962-'63 లో భారత రైల్వేలకు రు 524.10 కోట్ల ఆదాయం వస్తుందని, ఖర్చులు, సాధారణ బడ్జెటుకు, రాష్ట్రాలకు కేటాయింపులు పోగా 13 16 కోట్లు నికర లాభం వస్తుందని రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం, లోక్‌సభలో నేడు రైల్వే బడ్జెటుపై ఒక శ్వేతపత్రం ప్రవేశపెడుతూ వెల్లడించారు.

1961 62 సంవత్సరంలో - రైల్వేల ఆదాయం రు. 501 24 కోట్లు మాత్రమే

రైల్వే కార్మికులకు గాని, ప్రయాణీకులకుగాని ఎట్టి అదనపు సౌకర్యాల ప్రస్తావన శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రసంగంలోలేదు

శ్వేతపత్రంలోని మరికొన్ని అంశాలు

1. ప్రయాణీకులవలన తగ్గిపోయిన 154 కోట్ల ఆదాయం వచ్చింది. వచ్చేసంవత్సరం రు 157 కోట్లు ఆదాయంరాగలదని అంచనా.

2 సరుకులరవాణావల్ల సంవత్సరం పెరగవచ్చు. అందువల్ల అదనంగా రు 22. 50 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా.

3 కోజువారీ నిర్వహణ ఖర్చులు 1961 - 62 కంటె రు 14 89 కోట్లు ఎక్కువ కావొచ్చు

4 ఖర్చులెక్కువ కనుక 1962-63లో రైల్వేల నికరాదాయం రు 95 01 కోట్లు ఉంటుంది.

ఇందులో సాధారణ బడ్జెటుకు 69 85 కోట్లు రాష్ట్రాలకు, రు 12 50 కోట్లు కేటాయించగా. నికరలాభం రు 13.16 కోట్లు రైల్వేశాఖకులభిస్తుంది

న్యూఢిల్లీ, మార్చి 12

అల్లాహాబాద్‌లోని సీనియర్ సాహిత్య సమ్మేళనము జాతీయ ప్రాముఖ్యతగల సంస్థగా ప్రకటిస్తూ, దాన్ని దత్తబర్గ శాస్త్రోక్తమన్ హాలులో చేర్చుతూ ఒక బిల్లును నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ మాలి ప్రవేశపెట్టారు.

కేరళలో అలజడులు

అసెంబ్లీలో రెండు విరామ తీర్మానాలు

త్రివేంద్రం, మార్చి 13

కేరళ హోంశాఖా మంత్రి శ్రీ చాకో రాష్ట్ర శాసన సభలో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల ఫలితంగా మలబార్‌లో మతవిషయికంగా వుద్రిక్త పరిస్థితులు ఏర్పడిమాట వాస్తవమేనని, అయితే పరిస్థితులు దిగజారిపోకుండా సరైన జాగ్రత్తలు గమనించుతున్నామని నేడు ప్రకటించాడు ముసింలీగ సభ్యుడు శ్రీ హుస్సన్ గారు ప్రవేశపెట్టిన విరామ తీర్మానంపై మాట్లాడుతూ అలా అన్నారు. స్పీకర్ తీర్మానానికి అనుమతి నిరాకరించాడు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కృష్ణపిళ్లై ప్రవేశపెట్టిన మరొక తీర్మానానికి కూడా స్పీకర్ అనుమతి నిరాకరించాడు శ్రీ కృష్ణపిళ్లై తన తీర్మానంలో ముఖ్యమంత్రిపై రాళ్ళు విసరిన సందర్భాన అనేకమంది అరెస్టయిన పరిస్థితులను గురించి ప్రస్తావించాడు.

ఎన్నికలలో కాంగ్రెస్ అధికారదుర్వినియోగం

న్యాయ విచారణ జరపాలని ఎన్నికల కమిషన్‌కు పార్లమెంటరీ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 12

ఎన్నికల్లో ప్రభుత్వయంత్రాంగాన్ని కాంగ్రెసు దుర్వినియోగపరచిన ఉదంతంపైనా, ఇంకా కాంగ్రెసు అనుసరించిన అనేక చెడుపద్ధతులపైనా ఎన్నికల కమిషన్ న్యాయ విచారణ జరపాలని పార్లమెంటరీ కమ్యూనిస్టుపార్టీ నేడు కోరింది

ప్రభుత్వయంత్రాంగాన్ని కాంగ్రెస్ దుర్వినియోగపరచడం, కాంగ్రెస్ అనుసరించిన ఇతర చెడుపద్ధతులపైన న్యాయ విచారణ జరపవలసిందిగా కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తుంది.

పార్లమెంటరీ ఎన్నికలు మాత్రమే జరిగిన కేరళ పరిస్థితిని గురించికూడ కమ్యూనిస్టుపార్టీ చర్చించింది. ఆ రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు తెచ్చుకొన్న ఓట్లనుబట్టి గాని, సీట్లనుబట్టి గాని చూస్తే కాంగ్రెసు - ప్రజాసోషలిస్టుమిశ్రమమంత్రివర్గం రాష్ట్రప్రజల్లో అత్యధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని కోల్పోయిందని స్పష్టమైందని కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీ సమావేశం అభిప్రాయపడింది

అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత కేరళ మిశ్రమ ప్రభుత్వం కొనసాగడమంటే ప్రజలపైన ప్రజాస్వామ్య వ్యతిరేకతను రుద్దడమే అవుతుందనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికిది ప్రమాదమని కమ్యూనిస్టు ప్రతినిధి ఒకరు చెప్పారు

నెహ్రూకి సర్వాధికారాలు

రంగూన్, మార్చి 12

రంగూన్‌లో ఇదివరకు అధ్యక్షునికి గల అధికారాలన్నీ కూడా ఇప్పుడు జనరల్ నెవిన్ స్వాధీనమయాయి

ఈ విషయమై నేడొక డిక్రీ వెలువడింది

పరిపాలనాధికారాలన్నింటినీ కూడా, ఈ డిక్రీ జనరల్ నెవిన్‌కి అప్పగిస్తుంది.

న్యాయవాదుల చట్టం అమలు బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 13

1961 సంవత్సరానికి చెందిన న్యాయవాదుల చట్టం అమలుకు సంబంధించి రాష్ట్రపతి 1962 జనవరి 24 న జారీచేసిన ఆర్డినెన్సును తొలగిస్తూ కొత్తగా ఒక బిల్లును ప్రభుత్వం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టింది

'తిరుపతి ఎక్స్‌ప్రెస్'

మద్రాసు, మార్చి 12

దక్షిణరైల్వే అధికారులు ఏప్రిల్ 1 వ తేదీనుండి తిరుచునాపల్లి నుంచి తిరుపతికి కొత్తగా ఎక్స్‌ప్రెస్ రైలును నడుపనున్నారు ఈ విషయాన్ని రైల్వే సూపరింటెండెంటు శ్రీ పి. కె. ఎం మీనన్ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు. ఆ తేదీ నుండి నికింద్రా తున్నాయనికూడా ఆయన చెప్పారు.

బాడి-తిరుపతి మూడో తరగతి కోచ్‌ని కూడా ప్రవేశపెట్టనున్నారు పెలవు లున్నప్పుడు రద్దీని తగ్గించేందుకు గాను ఈ రైలు పనిచేయనున్నది. మద్రాసు - ఢిల్లీ; మద్రాసు; కలకత్తాల మధ్య ప్రత్యేక రైళ్ళను నడుపుడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనికూడా ఆయన చెప్పారు.

అల్లూరిలేని మంత్రివర్గంలో తాను చేరేదిలేదని శ్రీ సంజీవయ్య ప్రకటన

సంజీవరెడ్డి మాట తప్పారనీ, ముఠా మంత్రివర్గాన్ని నిర్మించారనీ ఆరోపణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 12

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును తన మంత్రివర్గంలోకి తీసుకొంటానని ముందుగా మాటయిచ్చిన శ్రీ సంజీవరెడ్డి ఇప్పుడు మనస్సు మార్చుకొన్నారనీ. అల్లూరిలేని మంత్రివర్గంలో తాను చేరదలచలేదనీ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలియజేశారు

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయాలకు విరుద్ధంగా శ్రీ సంజీవరెడ్డి ఒకే మురాకు చెందిన మంత్రి వర్గాన్నే ఏర్పాటు చేశారని కూడా మాజీ ముఖ్యమంత్రి ఆరోపించారు

తాను రాజ్యసభకు వెళ్ళనని, రాష్ట్రరాజకీయాల్లోనే వుండటానికి నిర్ణయించుకున్నానని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అదే పత్రికా గోష్ఠిలో ఖచ్చితంగా తేల్చి చెప్పివేశారు

తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకొని మంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ సంజీవయ్యను శ్రీ సంజీవరెడ్డి కోరినవిషయం పొరబడుటకు విదితమే దాన్ని దృష్టిలో పెట్టుకొని నేడు పత్రికావిలేకరులతో శ్రీ అల్లూరి ఇంటివద్ద ఇక్కడ ప్రసంగించుతూ ఎందువల్ల తాను మంత్రివర్గంలో చేరడంలేదో శ్రీ సంజీవయ్య వివరించారు

తన నిరాకరణకు దారితీసిన వివిధ ఘటనలను వరుసగా పేర్కొంటూ శ్రీ సంజీవయ్య ఇలా తెలియజేశారు:

"కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆహ్వానాన్ని పురస్కరించుకొని మార్చి 1 వ తేదీన నేనూ, శ్రీయుతులు పళ్ళంరాజు, అల్లూరి సత్యనారాయణరాజు గార్లము ఢిల్లీకి వెళ్ళాము మార్చి 2వ తేదీ సాయంత్రం సుమారు 7½ గంటలకు ప్రధాని నెహ్రూను మేము కలుసుకొన్నాము అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు ఒక రాష్ట్రముఖ్యమంత్రిగా వ్యవహరించాలని కోరుతున్నప్పుడు బలా బలాల సంగతులు చిత్తశుద్ధి ఆయనతో పోటీచేయడం మంచిది కాదని శ్రీ నెహ్రూ చెప్పారు శ్రీ సంజీవరెడ్డికిఅనుగుణంగా వాపోటీని విరమించుకోవలసిందిగా శ్రీ నెహ్రూ నాకు సలహా ఇచ్చారు దేశ ప్రధాన మంత్రిఅంతటివాడి కోరికనుమన్నించాలని భావించాను గనుక నే శాసనసభా కాంగ్రెసు పార్టీనాయకత్వానికి పోటీ పడకూడదని నిర్ణయించుకొన్నాను

రాష్ట్ర కాంగ్రెసు వర్గాలలో భేదాభిప్రాయాలు లేవని బయట ప్రజలకు చూపించేందుకై శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరవలసిందిగా కూడా శ్రీ నెహ్రూ నాకు సలహా యిచ్చారు శ్రీ నెహ్రూ చెప్పిన అంశాలలో అంగీకరించుమనే నా మిత్రులు, నా సహచరుల విషయాన్ని గురించికూడా ఆయనతో చెప్పాను. శ్రీ సంజీవరెడ్డితో మాట్లాడతానని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఢిల్లీనుండి తిరిగివచ్చినతర్వాత మార్చి 3 వ తేదీనే అనేకమంది సహచరులు, మిత్రులు హైదరాబాదులో నాకు కలిసి చాలా నా నిర్ణయాన్ని గురించి వారితో చెప్పగానే వారు చాలా ఆందోళన చెందారు. కనీసం వారందరితో సంప్రతించకుండా ఆ నిర్ణయం నేను తీసుకొన్నందుకు వారు చాల బాధపడారు. వారికి నచ్చజెప్పడం చాల కష్టమైపోయింది. చివరికి ఎలాగో నచ్చజెప్పుకోగలిగాను ఆ విధంగా నే నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శ్రీ సంజీవరెడ్డిని నాయకుడుగా నేను ప్రతిపాదించితే శ్రీ అల్లూరి బలపరిచారు.

వెంటనే మా సహకారం ఉంటుందని శ్రీ సంజీవరెడ్డికి నేనూ, అల్లూరి, పళ్ళంరాజుగార్లం హామీ ఇచ్చాము ముఠాలు ఇకమీదట వుండవని శ్రీ సంజీవరెడ్డి కూడ చెప్పారు అందరూ కలిసిసామరస్య పూర్వకంగా పనిచేసేటట్లు తానుచూస్తానని కూడ శ్రీ సంజీవరెడ్డి అన్నారు

శ్రీ సంజీవరెడి హామీ

శ్రీ సంజీవరెడ్డి ఆహ్వానంపైన ఈ నెల 8 వ తేదీన "లేక్ వ్యూ" గెస్ట్‌హౌస్ వద్ద నేనాయన్ను కలుసుకొన్నాను తన మంత్రి వర్గంలో నేను, అల్లూరి, పళ్ళంరాజుగార్లు సభ్యులుగా ఉంటారని శ్రీ సంజీవరెడ్డి నాతో విస్పష్టంగా చెప్పారు. గతంలో 1956 57 సంవత్సరాల మధ్యకాలంలో తనతో సహకరించినట్లుగానే ఈసారి కూడ సహకరించాలని నన్ను ఆయన కోరారు. శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారి లాంటి వారక్కడ సహచరులు మాటేమిటని నేను అడిగాను వారిసంగతి ఆలోచిస్తానని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఆవాడు శ్రీ సంజీవరెడ్డి మాట్లాడిన తీరునుబట్టి మాస్తే మంచి పరిపాలనకొరకు, కాంగ్రెసు బాగా పని చేయడంకొరకు భేదాభిప్రాయాలన్నింటిని మరచిపోవాలని శ్రీ సంజీవరెడ్డి కోరుకుంటున్నట్లున్నదని నేను అప్పుడు అర్థం చేసుకొన్నాను.

నా సహకారం ఉంటుందని నేను హామీయిచ్చాను. ఆతర్వాత శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీకి వెళ్ళారు పదకొండవ తేదీ ఉదయం తిరిగివచ్చారు. నిన్న సాయంత్రంవరకుగంటలమధ్య తనను కలుసుకోనవలసిందిగా శ్రీ సంజీవరెడ్డి నాకొక లేఖ పంపించారు. ఆవిధంగా నేను దాదాపు అయిదుగంటలయ్యేసరికి ఆయన్ను కలుసుకొన్నాను ఆయన సంభాషణ ప్రారంభించారు. కేంద్రమంత్రిమండలిలో తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని, ఆతర్వాత ఒక తెలంగాణా మంత్రి, ఆతర్వాత నేను ప్రమాణ స్వీకారం చేయవలసి ఉంటుందనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

అంతట ఆయన్ను ఆపి, ఢిల్లీకి వెళ్ళకముందు నా సహచరులను గురించి చెప్పిన మాటేమిటని అడిగాను

"లాభంలేదు" అని శ్రీ సంజీవరెడ్డి జవాబిచ్చారు.

పళ్ళంరాజు, అల్లూరి, నేను మంత్రి వర్గంలో వుంటామని చెప్పారుగదా అని నేను మరల అడిగాను.

అందుకు సంజీవరెడ్డి "మంత్రి వర్గంలోకి అల్లూరిని తీసుకొంటానని నేనెవరితోనూ చెప్పలేదు"అని అన్నారు.

అల్లూరి, పళ్ళంరాజుగార్లు మంత్రి వర్గంలో ఉంటారని మీరన్నారుగదా అని నేను మళ్లీ వివరించాను.

"అవును అన్నాను, అంటేఏమి? మళ్లీ నేను మనసు మార్చుకోకూడదా?" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

"అవును ప్రతినియమం మారుమా

(మిగతా రేపు పేజీలో)

తెలంగాణ తాలుకా, జిల్లా కేంద్రాలు, ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు, క్రిష్ణా, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలు, పట్టణాలు కొంగానమంతా అత్యధికంగా తనిఖీ ప్రదేశాలు అంటివేశి అంధ్రరాష్ట్రం అభివృద్ధిగా పొగాకు కంటి రాజా మల్ల కేంద్రస్థానమై ఉన్నది. ఇది, రాష్ట్రరేగుంటలు మొత్తం పొగాకుమంతా 40% రాష్ట్రరేగుల పర్యవేక్షణలో పొగాకు 90% కంటిచేయబడ్డది

పొగాకు గాదు... 4



పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మందిది

కలకత్తా-37
అరకరేగుమంది
ఇట్టి పరిశ్రమల్లో
గొప్ప జాతీయ సంస్థ

విశాలాంధ్ర

జెనీవా

నిరాయుధీకరణ సమస్యా పరిష్కారానికై జెనీవాలో నేడు సమావేశం కానున్న 17 దేశాల విదేశాంగ మంత్రుల సభపై ప్రపంచ ప్రజలదృష్టి యావత్తూ కేంద్రీకరింపబడి ఉన్నది

ఈ చర్చలలో అణ్వస్త్ర నిషేధంపై ఒప్పందం కుదరనిచో తాను వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభిస్తానని అమెరికా చేసిన బెదరింపు ఒక వైపున, పాశ్చాత్య రాజ్యాలు కూడా అంగీకరిస్తే,తనవద్దగల అణ్వాయుధాలను అవిచేని దేశాలకు అందించకుండా ఉండటానికి సిద్ధంగా ఉన్నానని రష్యా చేసిన ప్రతిపాదన ఒకవైపున ఈ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యం కలిగిస్తున్నవి.

'ఇవి విఫలమైతే' అనే అశుభవాక్కుతో చర్చల కుపక్రమించే అమెరికా మనస్తత్వానికి, "ఇవి జయప్రదం కావడానికి నా తోడ్పాటు ఇదిగో" అనే సోవియట్ మనస్తత్వానికి గల తేడా పైరెండు ధోరణులలోనూ స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.

ఈ చర్చలలో 18 దేశాలు పాల్గొనవలసి ఉన్నది కాని ఫ్రాన్సు ఈ చర్చలను బహిష్కరించిన కారణంగా 17 దేశాలు మాత్రమే ప్రస్తుతం పాల్గొంటున్నాయి. వీనిలో అమెరికా, బ్రిటన్, కెనడా, ఇటలీలు నాలుగు సామ్రాజ్యవాద కూటమికి చెందినవి కాగా, సోషలిస్టు దేశాల తరపున రష్యా, పోలెండు, రుమేనియా, బల్గేరియా, జెకోస్లోవేకియాలు, తటస్థదేశాల తరపున భారతదేశం, బర్మా, బ్రెజిల్, ఇథియోపియా,మెక్సికో, నైగీరియా స్వీడన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లు చర్చలలో భాగస్వాములుగా ఉన్నాయి.

ఐరాస ఈ నిరాయుధీకరణ ఉపసంఘాన్ని ఏడాది క్రితమే ఏర్పరచింది కాని గత సంవత్సరం ఈ ఉపసంఘ చర్చలు పెద్దగా ఫలించలేదు. కనుక ఈ సారి, ఈ చర్చలను శిఖరాగ్ర స్థాయిలో జరపాలని కృశ్చేవ్ ప్రతిపాదించారు. కాని అందుకు పాశ్చాత్యరాజ్యాలు అంగీకరించక, విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు జరపటానికి మాత్రం తయారైనాయి.

ఈ చరిత్ర అంతా ఒకే విషయాన్ని విదితంచేస్తున్నది. నిరాయుధీకరణ సమస్యను, అణ్వస్త్ర నిషేధాన్ని సాధించి, ప్రపంచ శాంతిని సుస్థిరం చేయాలనే దీక్ష, పట్టుదల, సోవియట్ ప్రభుత్వం, పదేపదే చేస్తున్న వేర్వేరు ప్రతిపాదనలకు మూలాధారం. కాగా విధిలేక తప్పనిసరై, ప్రపంచ ప్రజాభిప్రాయానికి లొంగి, చర్చలకు అంగీకరించడం సామ్రాజ్యవాదుల పద్ధతిగా ఉంది

మానవజాతి భవిష్యత్తు నిరాయుధీకరణతో ముడిపడి ఉందికనుకనే సామ్రాజ్య వాదుల ఆటంకాలను లెక్కచేయక, వారి పేచీలకు వినుగు చెందక, వైఫల్యాలకు నిరుత్సాహపడక, తటస్థ దేశాలను, ప్రపంచ ప్రజలను యావన్మందిని సమీకరించి, ఈ మహోన్నత లక్ష్యసాధనకై సోవియట్ విశ్వప్రయత్నం చేస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షలు జరిగితే పసికట్టే సాధనాలను అన్నిదేశాలలోనూ ఏర్పరచి వాటిపై అంతర్జాతీయ అజమాయిషి ఏర్పరచాలని అమెరికా పటుబట్టటం ఈ చర్చలలో ఇంతవరకూ ప్రతిష్టంభన ఏర్పడటానికి ఒక కారణం.

ఈ విధమైన అంతర్జాతీయ అజమాయిషి విద్రోహ చర్యలకు ముసుగుమాత్రమేనని, అట్టి అజమాయిషి లేకుండానే ప్రపంచంలో ఏమూల అణ్వస్త్ర పరీక్షలు జరిగినా పసికట్టే సాంకేతిక సాధనాలున్నా యీనాడు అసలు అంతర్జాతీయ అజమాయిషి పూర్తిగా అనవసరమని సోవియట్ సమాధానం.

ఈ ప్రధాన సమస్యపై ఒప్పందం కుదురుతుందా లేదా అనే అంశంపై జెనీవా చర్చల పర్యవసానం ఆధారపడి ఉన్నది

సంపూర్ణ సమగ్ర నిరాయుధీకరణ ఒక్కటే సుస్థిరశాంతికి మార్గం.

ప్రపంచంలోని అన్ని రాజ్యాలు కలిసి ఈనాడు 12 వేల కోట్ల డాలర్లను ఏటా ఆయుధాల ఉత్పత్తికి ఖర్చుచేస్తున్నాయి. మొత్తం ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో ఇది 9 శాతం వరకూ ఉంటుంది ఇంత పెద్ద మొత్తాన్ని మారణాయుధాల సృష్టికి ప్రతి ఏటా ఖర్చుచేయటమే నేటి ప్రపంచ ఉద్రిక్తతకు మూల కారణం

ఈ పరిస్థితి అంతమైనట్లయితే, ఈ మొత్తం బడుగుదేశాల పారిశ్రామికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది

యుద్ధ ప్రాతిపదికపై తమ ఆర్థిక వ్యవస్థనంతా నిర్మించుకుంటున్న సామ్రాజ్యవాదదేశాలు, ఆ మార్గాన్ని విడనాడి వెనకడుగు వేయడం తేలిక విషయం కాని మాటనిజం. కాని అదేమార్గాన కొనసాగితే ఆత్మహత్యాసదృశమైన అణుయుద్ధం తప్పదన్న గుర్తింపు ఒక్కటే, వారిని కొంచెమైనా పునరాలోచింప చేయగల అంశం.

జెనీవా చర్చలలో భారత ప్రతినిధివర్గానికి నాయకుడుగా మనరక్షణమంత్రిశ్రీకృష్ణమీనన్‌బయలుదేరారు భారత ప్రభుత్వ తటస్థ వైదేశికనీతికి చిహ్నంగా నిలబడి అభివృద్ధి నిరోధక ప్రత్యర్థులపై ఎన్నికలలో ఘనవిజయం సాధించిన శ్రీ కృష్ణమీనన్, ఈ చర్చలలో మరింత దృఢంగా ఆత్మవిశ్వాసంతో వ్యవహరించగలరనే ఆశించుదాం.

నిరాయుధీకరణచర్చలుఅనేకంలోగడ జరిగాయి సామ్రాజ్యవాదుల పేచీల ఫలితంగా అవన్నీ విఫలమైనాయి. ,తిరిగి నేడు జెనీవాలో విదేశాంగ మంత్రుల స్థాయిలో ప్రారంభమౌతున్నాయి

ఇవి మాత్రం జయప్రదమౌతాయనే నమ్మక మేమిటి? అనే ప్రశ్న సహజంగానే ఏర్పడుతుంది.

సామ్రాజ్యవాదుల పేచీకోరు వైఖరి ఇదివరకటివలెనే సాగితే ఈ చర్చలూ సఫలం కాకపోవచ్చు కాని కాలం గడచినకొద్దీ ప్రపంచ శాంతి అవశ్యకతను, అందుకు సోవియట్ ప్రదర్శిస్తున్న దీక్షను తటస్థ దేశాలు, ప్రపంచ ప్రజలు మరింతగా గుర్తిస్తున్నారు సామ్రాజ్యవాదుల వన్నాగాలను భగ్నం చేయడానికి మరింతగా అవకాశాలు ఏర్పడుతున్నాయి. ఈ అవకాశాలు సద్వినియోగమై జెనీవా చర్చలు సఫలం కావాలని ప్రపంచ ప్రజలందరూ ఆశించటం సహజం.

ఒకటిమాత్రం నిజం. నేడు ప్రపంచ ప్రజలందరిదృష్టీ జెనీవా చర్చలపై కేంద్రీకరింపబడిఉంది ప్రపంచ ప్రజల ఈ జాగరూకతే ఏనాటికైనా శాంతికి శ్రీరామరక్ష.

మైసూరు రాష్ట్రంలో కాంగ్రెసుబలం తగ్గుదల

ఎన్నికల ఫలితాలను సమీక్షచేస్తూ కర్ణాటక కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

బెంగుళూరు, మార్చి 12

కర్ణాటక కమ్యూనిస్టు సమితి కార్యవర్గం యిక్కడ 8, 9 తేదీల్లో జరిగి మైసూరులో జనరల్ ఎన్నికల ఫలితాలను సమీక్ష చేసి నేడు ఈ క్రింది ప్రకటన చేసింది

దేశంలో జరిగిన మూడో జనరల్ ఎన్నికలద్వారా మైసూరు రాష్ట్రంలో కాంగ్రెసు పలుకుబడి ఖచ్చితంగా తగ్గిపోయిందని స్పష్టమైంది

శాసనసభలో కాంగ్రెసు సభ్యుల బలం 151 నుండి 139కి తగ్గిపోయింది పోలైన ఓట్లనుమాత్రమే వారికి వచ్చిన ఓట్లు 52.08 శాతంనుండి 49.46 శాతానికి తగ్గిపోయింది అంతేకాదు శాసనసభలో కాంగ్రెసుకు వచ్చిన మెజారిటీ సీట్లు వారికి రాష్ట్రంలో మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించదు.

ఈ ఎన్నికల్లో జరిగిన మరో ముఖ్య విషయం ఏడుగురు మంత్రులు, ముగ్గురు డిప్యూటీ మంత్రులు, మరికొంతమంది రాష్ట్ర అగ్రనాయకులు ఓడిపోవడం, దీనివల్ల కాంగ్రెసు పరిపాలనపట్ల ప్రజలలో ఎంతటి వ్యతిరేక భావం వున్నదో గ్రహించవచ్చు.

కాంగ్రెసు పార్టీ అనుసరించుచున్న అభివృద్ధి నిరోధక విధానాలకు తాము వ్యతిరేకంగా వున్నామని ప్రజలు ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా తెలియజేశారని చెప్పవచ్చు

ఈసారి ఎన్నికలు స్వేచ్ఛగానూ, న్యాయంగానూ జరగలేదు డబ్బు పాత్ర విపరీతంగా వుంది కొంతమంది కాంగ్రెసుఅభ్యర్థులు లక్షలకొలది డబ్బు ఖర్చుపెట్టారు. ఓటర్లను తప్పుత్రోవ పట్టించడానికి అనేక విక్రమార్థాలను అవలంబించారు తాలూకాస్థాయినుండి రాష్ట్ర స్థాయివరకు అధికార దుర్వినియోగం జరిగింది

ఇంత జరిగినప్పటికీ పార్టీ గుర్తుపై పోటీచేసిన ముగ్గురు కమ్యూనిస్టులను, ఇతర గుర్తులపై పోటీ చేసిన మరో యిద్దరు సభ్యులను రాష్ట్ర శాసనసభకు ఎన్నుకొన్నందుకు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ప్రజలకు ముఖ్యంగా కిష్టజిల్లా ప్రజలకు కృతజ్ఞతాభివందనాలను అందజేస్తున్నది ఈ ఎన్నికలవలన శాసనసభలో పార్టీబలం పెరిగింది అలాగే పార్టీకి వచ్చిన వోట్లుకూడా ఈ సారి పెరిగాయి

అనేక వత్తిడులకు, దాడులకు తట్టుకొని పార్టీకి అండగా నిలబడిన వారికందరికి అభినందనలు తెలుపుతున్నారు.

కాంగ్రెసు బలాన్ని తగ్గించి శాసనసభలో కమ్యూనిస్టు తదితర ప్రజాతంత్ర ప్రతిపక్షాల బలాన్ని పెంచినందుకు ప్రజలకు రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ అభినందనలను తెలుపుతున్నది.

శ్రీయం. సి. నరసింహాంను శాసనమండలికి అభ్యర్థిగా నిలబెట్టడానికి రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఆయన ఎన్నికకు తోడ్పడవలసిందిగా యితర శాసనసభ్యులకు విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేశారు

కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నికైనా శ్రీ యస్. ఆర్. కాంతికి అభినందనాలు పంపడానికి కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

అస్సాంలో ప్రతిపక్షం బలహీనపడటానికి కారణం

రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి వివరణ

గౌహతి, మార్చి 12

ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యత, సహకారం లోపించడమే అస్సాం శాసనసభలో ప్రజాస్వామ్య ప్రతిపక్షాలు బలహీనపడటానికి ఒక కారణమని అస్సాం కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఫణిబోరా నేడు ఒక ప్రకటన చేశారు. ప్రకటనలో ఇలా తెలియజేశారు

"కాంగ్రెసుకు కేవలం 47 శాతం వోట్లు మాత్రం వచ్చాయి. కాని శాసనసభలో అత్యధిక సంఖ్యాక సీట్లు వచ్చాయి.

అంటే వోటర్ల లో అల్పసంఖ్యా మాత్రమే పరిపాలనపరపాటికి అనుగుణంగా వోటు చేశారు ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యతలేకపోవడమే అధికారపార్టీ నెక్కడానికి కారణం ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు సభ్యుడు ఒక్కరు కూడా శాసనసభకు ఎన్నుకోబడలేదు. ప్రజల ఈతీర్పును మేము శిరసావహించుతున్నాము ప్రజలకోసం కార్మిక, కర్షక, మధ్య తరగతి వర్గాలకోసం మేము శాసనసభ వెలుపల ఉంటూ పాటుపడతామని ప్రతిజ్ఞబూనుతున్నాము

రానున్న రోజులలో యింకా త్యాగబుద్ధితో ప్రజల దేశంకోసం, తమ ప్రయోజనాలకోసం ముందుకు రావలసిందిగా కోరుతున్నాం. శాసనసభలో ప్రజాస్వామ్య ప్రతిపక్షం లేకుండా, ఆ బలహీనతలను లేకుండా చేయడానికి శాసనసభ వెలుపల ప్రజాస్వామిక శక్తులు విస్తృతంగా పోరాడటం చాలా అవసరం"

జాతీయ భాషా సమస్య

డా సంపూర్ణానంద్ అభిప్రాయం

జబల్పూర్, మార్చి 11

దేశంలో హిందీని జాతీయభాషగా చేయడం అంత కష్టమైన పనేమీ కాదని నేడిక్కడ ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ అన్నారు

దక్షిణాదివారు కొంత ఆనాకానీవున్నదనీ, కాని వోటితో కొట్టివేయడం ద్వారా ఈ కష్టాన్ని అధిగమించగలమనీ ఆయన అన్నారు

డాక్టర్ సంపూర్ణానంద్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యింకా ఇలా అన్నారు:

"ఇజ్రాయిల్‌కు రెండువేల సంవత్సరాలుగా తన స్వంత జాతీయ భాష అంటూలేదు కాని కేవలం 80 సంవత్సరాల్లో ఒక జాతీయభాషను అది అభివృద్ధి చేసుకోగలిగింది ఒక విదేశీ భాషను మనం నేర్చుకోవడంఅవసరం ప్రస్తుత పరిస్థితుల్లో మనం నేర్చుకోడానికి మంచి అవకాశాలున్నది ఇంగ్లీషే."

రావులపాలెంగ్రామానికి విద్యుచ్ఛక్తి

హైదరాబాద్, మార్చి 13

తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట తాలూకా రావులపాలెం గ్రామంలో 40 యిళ్ళ సెక్షన్‌లు 40 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి రు 27,901 లను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు ఒక ప్రతిపాదనను ఆమోదించారు.

భూగర్భ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎం ఎస్.కృష్ణన్ త్వరలో షష్టిపూర్తి

హైదరాబాద్, మార్చి 12

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఫీజిక్స్ రీసర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్. ఎస్. కృష్ణన్ షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో ఆయన సేవను ఉద్గడించుతూ ఒక ప్రత్యేక సంచికను ముద్రించుటకు సీనియర్ భూగర్భ శాస్త్రజ్ఞుల కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో బెంగుళూరులోని ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు డాక్టర్ ఎస్. భగవంతం కూడా ఉన్నారు భారతదేశంలో భూగర్భ శాస్త్రం అన్న అంశంపై సమగ్రమైన అధ్యయనం చేయడానికి కమిటీ నిర్ణయించింది.

ఒక్క భిలాయ్‌లోనే అనుకున్న ప్రకారం ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 18

భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా, దుర్గాపూర్ లలో పనిచేస్తున్న మూడు ఉక్కు కర్మాగారాలలో రష్యా సహాయంతో నిర్మించిన భిలాయ్‌లోనే 1960 జనవరి నుండి అనుకున్నట్లు ఉత్పత్తి జరుగుతున్నదని రాజ్యసభలో మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్ ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలియచేశారు.

బ్రిటిష్ సహాయంతో నిర్మించిన దుర్గాపూర్‌లోని మూడింటిలో రెండు కొలిమిలు మాత్రమే పనిచేస్తున్నవి మూడవదాంట్లో 1962 మేలో బహుళ పని ప్రారంభం కావచ్చును. పనిచేస్తున్న రెండు కొలిమిలు తమ ఉత్పాదక శక్తితో ఉక్కు ఇనుము 88% ఉక్కు 80% మాత్రం ఉత్పత్తి చేస్తున్నవి.

జర్మనీ సహాయంతో నిర్మించిన రూర్కెలాలోని మూడవ కొలిమి 1962 జనవరి 6 వ తేదీన ప్రారంభింపబడింది కాని వెంటనే చెడిపోయి మూసివేయవలసి వచ్చింది. మామ్మతులు పూర్తికావడానికి కొంత వ్యవధి పడుతుంది పనిచేస్తున్న రెండు కొలిమిలలో ఉక్కు ఇనుము,80% ఉక్కు 630 మాత్రం తయారవుతున్నది

పై వివరాలను కేంద్ర, ఉక్కు, గనులు, ఇంధనాల మంత్రి శ్రీ సరార్ స్వరణ్‌సింగ్ రాజ్యసభలో శ్రీ యస్ శేషయ్య, పటేల్ ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియబరిచారు.

తెలంగాణా బీడీకార్మికులకు కనీసవేతనాలకమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 12

తెలంగాణాలోని బీడీ కార్మికుల కూలీరేటును పరిశీలించి కనీస కూలీ రేటు నిర్ణయించడానికి తగిన కింది ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది (జి. వో. యం. నెం 862-27-67)-

ప్రభుత్వ ప్రతినిధులు శ్రీ కె నరసింహారాజు, (ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్) శ్రీ పి కె రెడ్డి (డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్), యజమానుల ప్రతినిధులు శ్రీ లక్ష్మీనారాయణరావు రుద్ర (రుద్ర అండ్ కంపెనీ కొత్తపల్లి, కరీంనగర్ జిల్లా), శ్రీ గులాం అహ్మద్ కారా పాషా (పూనా), కార్మికుల ప్రతినిధులు శ్రీ కె. అనంతరెడ్డి (నిజామాబాద్ బీడీ మజ్దూరు సంఘం అధ్యక్షులు) శ్రీ కె ప్రభాకర్ (కరీంనగర్ జిల్లా బీడీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి)

ఈ కమిటీకి శ్రీ కె నరసింహారాజు ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టరు అధ్యక్షులుగా వుంటారు.

మీరు నిజామాబాద్, నిర్మల్, కోయిట్లకరీంనగరం, వరంగల్‌లలో పర్యటించి ఈనెల 16 వ తేదీ హైదరాబాద్ చేరుకుంటారు.

శ్రీ కృష్ణ మీనన్‌ను అభినందించేందుకు ఢిల్లీలో పౌర సభ

న్యూఢిల్లీ, మార్చి 12

ఉత్తర బొంబాయిలో కాంగ్రెసు విశిష్టం "మన జాతి విదేశాంగ శాంతి విధానానికి - దేశంలో సోషలిస్టు పంథా"కు దేశం తెలిపిన ఆమోదం అని శ్రీ కృష్ణమీనన్ తాను లోక్‌సభకు ఎన్నికైనందుకు అభినందించుకూ, ఢిల్లీ పౌరసమితి ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, ఈరోజున ఇక్కడ అన్నారు శ్రీ కృష్ణమీనన్‌కు అనేక సంఘాలు పూలమాలలు వేసినవి సభకు భారతీయ ప్రభుత్వ అధికారులు, మాజీ పరిశీలకుల మంత్రి శ్రీ మూలచంద్ యాగ్నిక్ అధ్యక్షత వహించారు

భారత ప్రభుత్వ మూల విధానం జాతి అభివృద్ధి అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు. స్వాతంత్ర్యం మన జాతి భౌతిక సంపదలన్నీ మన ప్రజలకు ఉపయోగపడుచుకోవడంలోనే వుంటుందని ఆయన అన్నారు

బొంబాయి ఎన్నికలలో కాంగ్రెసు ప్రతిపక్షాలు నిర్వహించిన పాత్రను పేర్కొంటూ ఈ పత్రికలు చాలా తప్పుడు ధోరణులను అవలంబించాయనీ, సంగుకు ఆ పత్రికలలో పనిచేస్తున్న లేఖకులు నిందించి ప్రయోజనం లేదన్నారు వారు పత్రికాధిపతులు కాదు. వీళ్లలోనం పనిచేసేవారు మాత్రమే.

"ఈ ఎన్నికలు భారత ప్రజాస్వామ్య విశేషాన్ని ప్రపంచానికి తెలియచేశాయని ఆయన అన్నారు

కువాయిత్ ప్రధానమంత్రి, అమీర్, షేక్ అబ్దుల్లా ఎస్సలీమ్ అలువాలియా బొంబాయి, పూనాలలో పెలవు పిన తిరువాత ప్రత్యేక విమానంలో బొంబాయినుండి కువాయిత్‌కి వెళ్ళిపోయారు.

రాగల 20 ఏండ్లలో భారతదేశాభివృద్ధి

ఆర్థిక పరిశోధక సంఘంవారి అంచనా

న్యూఢిల్లీ, మార్చి 11

1981 నాటికల్లా ఇండియా లో నిరుద్యోగముండదు ప్రతి కుటుంబానికీ ఒక ఎలక్ట్రిక్ పంకా, ప్రతి రెండు కుటుంబాలకు ఒక సైకిలు వుంటవని జాతీయ ఆర్థిక పరిశోధక సంస్థవారు తయారుచేసిన ఒక పత్రంలో తెలిపారు

ఈ పత్రంప్రకారం 1961 లో రు 871 వున్న తలసరి ఆదాయం రు 792 కు పెరుగుతుంది. చెప్పుకొనదగినన్ని రిఫ్రిజరేటర్లు, బట్టలు తీసే పరికరాలు, ఏర్ కండిషనర్‌లు సమకూరుతవి ఉక్కు ఉత్పత్తి 500 కోట్ల టన్నులకు పెరుగుతుంది పరిశ్రమలు అన్నిటిలోనూ ఎక్కువగా అభివృద్ధి చెందాలి

"భవిష్యత్తు వలోక్యం" శీర్షికకింద తయారయిన ఈ పత్రంలో ప్రస్తుత వ్యాపారంలోవున్న వ్యతిరేక ధోరణులకు బదులు 1981 లో వ్యాపారంపెరగడం రు 300 నుండి 350 కోట్ల లాభం కలగడుతుంది.

దేశంలోని రాజకీయసుస్థిరత్వం, వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరత్వం, ద్రవ్యోల్బణం పతిడిలే పోవడం,ఘనసంస్థగణలు, సరాసరి ప్రతి మనిషి ఉత్పాదక శక్తి పెరుగుదల, పరిశ్రమల అభివృద్ధి లాంటి కొన్ని పరిస్థితులనుబట్టి యీ ఊహలు చేశారు

మూసేవ, కాల్గవ, బిదవ, అనవ పంచవర్ష ప్రణాళికలలో యీ యిరవై సంవత్సరాలలో మొత్తం రు 105,331 కోట్ల పెట్టుబడి పెట్టబడతాయి. ఆగస్ట పంచవర్ష ప్రణాళికకు కాబలసిన పెట్టుబడి జేశంలోనుండి సమకూర్చుకోబడుతుంది.

ఈ సంస్థయొక్క వార్షికోత్సవంలో ఈ పత్రం ఈ రోజు చర్చింపబడింది శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ వి. టి కృష్ణమాచారి, శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అర్థశాస్త్ర నిపుణులు దిల్లీలో పాల్గొన్నారు ఉపన్యాసకులంతా జాతీయ సమితిని ఈ పత్రం తయారు చేసినందుకు అభినందించారు

శ్రీ కృష్ణమాచారిగారు మాట్లాడుతూ 1981 కి పెట్టుకున్న లక్ష్యాలను మన దేశ ప్రజాస్వామ్య జీవితానికి నాశనమైనా కలిగేటట్లు మాటాడుతూ, ఏ పరిస్థితులు మీరు ఆధారపడి ఈ అంచనాలను తయారుచేశారో ఆ పరిస్థితులు సక్రమంగా వుండకపోవచ్చునన్నారు. ఉదాహరణకు భారతదేశంవ్యవసాయోత్పత్తులను స్థిరీకరించే యత్నాలలో వుంటే పారిశ్రామిక వస్తువుల ధరలు పెరిగిపోతున్నవి నోట్ల చుమ్మదనాన్ని అణచే ప్రయత్నాలు ఇంతవరకూ ఫలితాలనివ్వలేదు ఇకముందు ఆర్థికపరిస్థితులు ఎట్లా వుంటుందో చెప్పటం కష్టమని అన్నారాయన

సంస్థ డైరెక్టరు జనరలు డా లోకనాథన్ ఈ పత్రం గురించిన సారాంశాలు అవాస్తవమని అన్నారు.

వివియన్ బోస్ కమిషన్ పై దాల్మియా రిట్

డివిజన్ బెంచిచే త్రోసివేత

న్యూఢిల్లీ, మార్చి 1

వివియన్ బోస్ కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించకుండా నిలుపుదలచేయాలని కోరుతూ శ్రీ ఆర్. దాల్మియా పెట్టుకున్న అర్జీని పంజాబ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు త్రోసిపుచ్చింది

దాల్మియా - జైన పరిశ్రమలకొన్నింటి వ్యవహారాలను విచారిస్తున్న బోస్ కమిషన్‌కు వివరాలందజేయకుండా తప్పించుకోడానికి శ్రీ దాల్మియా రిట్ పిటిషన్ వేశారు. ఇప్పుడు తన కొత్త పిటిషన్‌లో బోస్ కమిషన్ నిర్మాణం లోపభూయిష్టమైనదని తాను కొంతమంది ముఖ్య సాక్షులను విచారించడానికి అనుమతి నిరాకరించడం ద్వారా తనకు కమిషన్ న్యాయాన్ని కలుగజేయలేదని శ్రీ దాల్మియా ఆరోపించారు.

బ్యాలట్ పేపర్ల నెంబరు నోటింగ్

రహస్యానికి భంగకరమని శ్రీ రాజాజీ విమర్శ

మద్రాసు, మార్చి 12

బ్యాలట్ పేపర్ల నెంబర్లు ఓటర్ల పక్కన నమోదు చేసుకొన్నందువల్ల ఎవరికి ఓటు వేశారనే రహస్యాన్ని అక్కడ బయటపడకపోయినప్పటికీ తాను ఎవరికి ఓటు వేసిందీ తెలిసిపోతుందనీ, అందులో రహస్యమేమీ లేదని ఓటరు భావిస్తాడు. అందువల్ల ఓటింగు దెబ్బతింటుంది

మొత్తం పోలైన వోట్లలో ఐదు శాతం మురిగిపోవడం విచారకరం దానినిబట్టి వోట్లు పోలింగ్‌కు వేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగాలేవు

వరకన్నదే నిర్ణయించకలసి వుంటుందని శ్రీ నెహ్రూ అన్నారు

గోవా పర్యటనలో పోర్చుగీసువారు 45 మంది మరణించారని, 55 మంది గాయపడారని, కనపడని ఒక వ్యక్తి మరణించివుంటాడని అన్నారు భారతదేశం తరఫున 22 మంది పోలీసులు 58 గురు గాయపడ్డారు.

అంతకుపూర్వం డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక ప్రశ్నకు సమాధానంగా గోవా అభివృద్ధికి రు 40 లక్షలు కేటాయించామని తెలియచేశారు.

పూర్వ పోర్చుగీసు వలస రాజ్యాలకు సంబంధించి విమానాలు లిస్బన్ వెళ్లనీయలేదు.

పంజాబ్ మంత్రివర్గ పదవీ స్వీకారం

చండీగఢ్ మార్చి 12

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ముఖ్యమంత్రిగా పంజాబు నూతన మంత్రివర్గం నేడు పదవీ ప్రమాణం స్వీకరించింది మొత్తం మంత్రివర్గ సభ్యుల సంఖ్య 30 ఇందులో, 10 మంది మంత్రులు, 9 మంది సహాయమంత్రులు, 10 మంది ఉపమంత్రులు, ఒక చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీ ఉన్నారు

థాయ్‌లాండ్ నుండి భూమిబల మహారాజు పాకిస్తాన్ రాక

కరాచీ మార్చి 11

థాయ్‌లాండ్ మహారాజు భూమిబలుడు, రాణి సిరికిత్ 12 రోజులు పర్యటించే నిమిత్తం బాంకాంగ్ నుండి నేడిక్కడకు వచ్చారు అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ వారికి కరాచీ విమానాశ్రయంలో స్వాగతం యిచ్చారు.

విమానాశ్రయంలో సమర్పించిన అంతరం థాయిలాండ్ మహారాజు, పాకిస్తాన్ అధ్యక్షుడు తమతమ దేశాల ఉన్నతి పైనికి విందులను ఒకరికొకరు సమర్పించుకొన్నారు.

ఆయూబ్‌ఖాన్ తమ దేశానికి చెందిన "నిపానే పాకిస్తాన"ను భూమిబల మహారాజుకు సమర్పించగా ఆయూబ్‌ఖాన్‌కు "రామ" బిరుదును తిరిగి సమర్పించారు

థాయిలాండు మహారాజు పరిపాలనలో విదేశాంగమంత్రి థానాత్ కోమన్, ప్రివీకౌన్సిలర్ ప్యాత్రిక్ బార్, విమానబలాల అధిపతి బూంచో ఇంద్రగేస్కా మొదలైనవారున్నారు.

అస్సాం నూనెకు చెల్లించేడబ్బువివాదంపై ఢిల్లీలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 11

ఆయిల్ ఇండియా లిమిటెడ్ వారు అస్సాం ప్రభుత్వానికి చెల్లించవలసిన డబ్బు విషయమై ఏర్పడిన వివాదాన్ని రేపు ఇక్కడ ఉన్నతవర్గాల స్థాయిలో చర్చించుతారు

అస్సాంముఖ్యమంత్రి శ్రీ చాలిహా, మంత్రులు శ్రీ ఫఖ్రుద్దీన్ అహమద్, శ్రీ త్రిపాఠీ అస్సాంప్రభుత్వదృష్టిధాన్ని రేపు శ్రీ నెహ్రూకు వివరించుతారు. వారు నూనె, గనులశాఖామంత్రి శ్రీ మూలచంద్ యాగ్నికూడా కలుసుకొని మాట్లాడుతారు

అస్సాంలో ఉత్పత్తిఅయ్యే నూనెకు చెల్లించే డబ్బుకు ఆయిల్ ఇండియా వారి కొత్త సూత్రాన్ని అస్సాం ప్రభుత్వం ఆమోదించలేదు ఈసూత్రం ప్రకారం తమకు చెల్లించే డబ్బు చాలా తగ్గిపోతుందని అస్సాంప్రభుత్వంఅనుటవలన యీ వివాదం ఒక సంవత్సరంగా కొనసాగుతుంది.

మార్చు చేసిన రేటుల ప్రకారం కొన్ని సందర్భాలలో టన్నుకు రు 5, రు 1 తగ్గిపోతుంది అస్సాం ప్రభుత్వం పాత అగ్రిమెంటు ప్రకారం చెల్లించే డబ్బుకూడా చాలదనీ, దానిని కూడా పెంచవలసినదిగా పట్టుపడుతున్నది.

ఆయిల్ యిండియా లిమిటెడ్‌లో భారత ప్రభుత్వానికి 50 శాతం భాగంవున్నది వారుపాతిక్కి పెడబ్బు చెల్లించేయడల ప్రకారం నూనె ధరల వృద్ధిప్యా లాభపాటిగా నూనె తీయడం సాధ్యంకాదని అభిప్రాయ పడుతున్నారు.

పరిశ్రమ నిర్వహణలో సమష్టి యాజమాన్యం

ఐ ఐ పి యం తీర్మానం

ఎర్నాకులం, మార్చి 11

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంటు (ఐ ఐ పి. యం) 12 వ వార్షిక సమావేశం ఈరోజుతో ముగిసింది.

మహాసభ ఒక తీర్మానంలో పరిశ్రమలలో సమష్టియాజమాన్యాన సంఘాలు ఏర్పరచుటవలన సర్దుబాటులు చేకూర్చవని అభిప్రాయపడుతూ ముఖ్యమయిన పరిశ్రమలలో సమష్టి యాజమాన్య సంఘాలు ఏర్పాటు చేయుటం సులభమని అన్నది అనేక పారిశ్రామిక రంగాలకు మూలమైన బోనస్ విధానాన్ని వెంటనే గిడ్డు చేయుటం సాధ్యపడదు కాబట్టి ప్రభుత్వ, వ్యక్తిగత పరిశ్రమలకు అనువర్తించే విధంగా శాస్త్రీయంగా చిక్కులులేకుండా బోనసు నిర్ణయించే విధానం ఏర్పాటు చేయడం అవసరమవుతుందని అభిప్రాయపడింది

శ్రీ బిల్ మోరియాను అధ్యక్షుడుగా, శ్రీ బి బోస్‌ను గౌరవకార్

రేడియో

గురువారం, మార్చి 15
ఈ 1883 ఫాల్గుణ 24

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని: (తూము నరసింహదాసు కీర్తనలు, 6-55 ప్రసారతరంగిణి, 7-0 తె వా, 7-15 సంగీత శిక్షణ; 7-30 లలిత సంగీతం; 8-0 ఆం వా; 8-15 హిం వా; 8-30 ఎ. కె. సి నటరాజ్ క్లారినెట్ - (తి. రి), 9-30 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం; 11-40 ఫిల్మ్ సంగీతం; 12-10 ప్రసార రుద్రమదేవి (నాటిక - 5 వ భాగం); 12-30 కార్మికుల కార్యక్రమం (హె రి), 1-0 నృత్య సంగీతం 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు మహాపరిత్యాగము- నాటిక; 1-50 తె వా, 2-0 భావగీతాలాపం - కూచిపూడి నృత్యగానం, 8-15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వార్తలు 6 15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హైదరాబాద్ కథలు, 9-0 ఆం వా; 9-15 ప్రకటింపబడును, 9-30 కుమగన్ - నృత్యనాటిక (తి. రి), 11-0 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని: (వి రి); 6-55 శాస్త్రీయ సంగీత వివరణ 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ; 7-30 విజయవాడ కథలు; 8-0 ఆం వా 8-15 హిం. వా; 8-30 హిందూస్థానీ సంగీత కచేరీ - బసేశులరూ ఆలీఖాన్: ఖయాల్, బేంగ్ అకార్: తుమ్రీ, దాద్రా, 9-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1 0 స్త్రీలకు (ఉర్దూ; 1-30 రేడియో కళాశాల (వి రి); 1-50 తె వా 2-0 గులాం మహమ్మద్ ఖాన్ సారంగి, 2-10 ఉ వా 2-20 వాద్య బృందం; 2-30 హె వి కథలు, 8-0 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా 6-15 మహాజ్ఞోతిలకు, 7-0 తె వా 7-15 మైరీ కీ ఆవాజ్ సే: స్వీయకవిత [ఉర్దూ], 7-30 టి. శ్రీరంగాచారి; 9-0 ఆం. వా 9-15 ఉ వా; 9-30 రేడియో రిపోర్టు, 11-0 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.

హైద్రాబాద్ - బి

60 12 మీ (4990 కిలోసై)

ఉదయం 6-30 హె ఎ కథలు 7-45 ప్రసార సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)

8-0 హె ఎ. కథలు, 8-30 ఎ. సి. నటరాజన్ క్లారినెట్ (తి రి), 9-30 ప్రసార సమాప్తి

49 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 12-30 హె ఎ కథలు, 1 0 ఎమ్ ఎల్. వసంతకుమారి, 1- 0 హె. ఎ కథలు, 2-0 అఖిల భారత సంగీత కార్యక్రమముల నుండి కొన్ని ఘట్టాలు; 2-30 గోపీనాథ్ పంతాలే: ఖయాల్, 8-0 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.

60 12 మీ 4990 కిలోసై)

సాయంత్రం 6-0 హె ఎ కథలు 6-30 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హె ఎ కథలు; 9-0 ఆం వా; 9-15 ఆకాశవాణి బృందగానం; 9-30 కుమగన్ నృత్య నాటిక (తి రి); 11-0 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై)
49 80 మీ (6085 కిలోసై)

ఉదయం: 6-45 సు ఎ కథలు; 7-0 తె వా; 7-15 సంగీత మంజరి, 7 80 సు ఎ కథలు; 8-0 ఆం. వా, 8-15 ప్రసారి సమాప్తి

211 8 మీ (1420 కిలోసై
41 83 మీ (7260 కిలోసై)

మధ్యాహ్నం. 12-0 కార్మికులకు [తమిళం], 12-30 ప్రసారిసమాప్తి.

1-0 కదంబం; 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి, 1-50 తె వా 2-0 మధురగీతం, 2-10 ప్రసారి సమాప్తి.

211 8 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 6-30 పాశ్చాత్య సంగీతం. 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం వా 6-15 సు ఎ కథలు, 1-15 కార్యక్రమ వివరణ తమిళం] 6-20 వి విజయలక్ష్మి బాలసుందరం; 7-0 తె వా; 7-15 వీణ, వేణువు నిలయ విద్వాంసులు; 7-30 ఇన్నిశై ఎయిల్ అరసం (తి. రి), 9-0 ఆం వా; 9-15 ఆంగ్ల ప్రసంగం, 9-25 వాద్యసంగీతం, 9-30 రేడియో రిపోర్టు, 10-0 సంగీత సమ్మేళనం, 10-30 ప్రసారి సమాప్తి.

"ఇతరదేశాలకు అణ్వస్త్రాలు అందించబోమని రష్యా హామీ"

ఇదే వాగ్దానాన్ని పశ్చిమరాజ్యాలు యివ్వాలని సూచన

మాస్కో, మార్చి 12

అణ్వస్త్రాలులేని ఇతర దేశాలకు ఏలక్కడానికి ఆ ఆయుధాలను అందించకుండా వుంటామని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు హామీయిస్తే, అదే విధంగా హామీ యివ్వడానికి సోవియట్ యూనియన్ కూడా సిద్ధంగా వుందని సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు సూచించారు.

విరాస తాత్కాలిక ప్రధాన కార్యదర్శి యూథాంట్ వ్రాసిన లేఖకు సమాధానంగా గ్రోమికో లేఖ వ్రాస్తూ ప్రతి సూచన దేశాలు అణ్వాయుధాల ఉత్పత్తి, వాటి నిల్వలూ లేని ప్రత్యేక ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి వీలుగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా అణ్వాయుధాలు ఉత్తరోత్తరా ఇతర్లకు వ్యాపిగా కుండా అడ్డుకోవచ్చునని గ్రోమికో లేఖలో చెప్పారు ఆఫ్రికా ఖండాన్ని అణ్వస్త్ర రహిత మండలంగా చేయాలన్న నిర్ణయాన్ని సోవియట్ పూర్తిగా బలపరుస్తుందనీ, ఈ నిర్ణయాన్ని యితర దేశాలు ముఖ్యంగా అణ్వాయుధాలు కలిగిన దేశాలు ఖచ్చితంగా గమనించి పాటించాలనీ గ్రోమికో అన్నారు

అణ్వస్త్రాలులేని దేశాలు ఆ ఆయుధాలను ఉత్పత్తి చేయబోమనీ, వాటిని మరొక దేశంనుండి పొందబోమనీ తమ భూభాగాలపై వాటిని అమర్చబోమనీ ఒప్పందానికి రావడం ఎంతో అవసరమని కూడా సోవియట్ ప్రభుత్వం భావిస్తోందని గ్రోమికో అన్నారు.

అంతేగాదు అణ్వాయుధాలనివియోగాన్ని అరికట్టేందుకు ఒక ప్రత్యేక పదకల్పను ఏర్పాటు చేయడం కూడ చాల అవసరమని సోవియట్ ప్రభుత్వం భావిస్తోందన్నారు ఆఫ్రికాతోపాటు, మధ్య యూరప్, పశ్చిమాసియా, తూర్పు ఆసియా, బాల్కన్ ప్రాంతం, పసిఫిక్ ప్రాంతాలు అణ్వస్త్ర రహిత మండలాలుగా ఏర్పడ్డాక్కి సోవియట్ బలపరుస్తుందని కూడా గ్రోమికో చెప్పారు

శాలను ఈ చర్చలు పెంచాయి అని విలేకరులు అడిగారు.

"అంతదూరం పోను" అని మాత్రం గ్రోమికో జవాబు చెప్పారు.

రేపు మధ్యాహ్నం డీన్ రస్క్ గ్రోమికో విందు యేర్పాటు చేస్తున్నారు.

ఇంతవరకు గ్రోమికో, రస్క్, లార్డ్ హోమ్‌లు ముగురూ కలిసి అధికార యుతంగా సమావేశం కాలేదు

నిరాయుధీకరణ సమావేశం నిర్వహణపై సమాలోచన

ఈలోగా బ్రిటిష్ ప్రతినిధి సర్ మైకేల్ రైట్, అమెరికా ప్రతినిధి వాల్టర్ సెల్లా సోవియట్ ప్రతినిధి వాలెరియన్ జోరిన్ నేడు బ్రిటిష్ ప్రతినిధివర్గం విడిదిలో సమావేశమయి నిరాయుధీకరణ సమావేశం నిర్వహణ విధానం గురించి సమాలోచనలు జరుపుతున్నారు.

బుధవారంనాడు లాంఛనంగా ప్రారంభోత్సవం, ఆ తరువాత వివిధ దేశాల ప్రతినిధివర్గ నాయకుల ప్రారంభప్రసంగాలు అయిన తరువాత, ఒక ఉపసంఘం ఏర్పడుతుందని బ్రిటిష్, అమెరికా ప్రతినిధులు అనుకుంటున్నారు ఆ ఉపసంఘంలో తాము, సోవియట్ ప్రతినిధి కలిసి అణ్వాయుధ పరీక్షల నిషేధం గురించి చర్చించాలని మనుకుంటున్నారు

మరికొందరు విదేశాంగ మంత్రుల రాక

ఈవేళ పోలెండు, బర్మా, ఇటలీ విదేశాంగ మంత్రులు జెనీవా చేరుకున్నారు

ఉపగ్రహాల ద్వారా ప్రపంచ టెలిఫోన్, టెలిగ్రాఫిక్ సౌకర్యాలు

అధికతరం కాగలవు

వాషింగ్టన్, మార్చి 12

ఒకటి, రెండు సంవత్సరాలలో ఉపగ్రహాలమూలాన యూనైటెడ్ వాసులు అనేక కార్యక్రమాలను టెలివిజన్‌లో చూడగల అవకాశం లభించగలదని అమెరికా ప్రభుత్వ ఉపకార్యదర్శి రిచర్డ్ గాడ్నీర్ నేడిక్కడ అన్నారు ఖండాంతర టెలిఫోను సౌకర్యాలు సులభతరం అవుతాయని అతను శోస్యం చెప్పారు ఈ దశాబ్దం ఆఖరయ్యేసరికి ప్రపంచవ్యాప్తంగా టెలిగ్రాఫ్ సంబంధాల ఏర్పాటు సాధ్యమవుతుందని అన్నారు

అంతరిక్షము టెలిమ్యూనికేషన్ల కంపెనీని స్థాపించవలసి, అవసరాన్ని గురించి కాంగ్రెస్ సభ్యులు అటువంటి ప్రతిపాదనలో పాల్గొనటానికి ఇష్టపడుతున్నారనీ, అది తమకు సంతోషదాయకమనీ గార్డనర్ అన్నారు.

మధ్యప్రదేశ్‌లో ఇండిపెండెంట్లు నిర్ణయం

భోపాల్, మార్చి 12

రాష్ట్ర శాసనసభలో తాము ప్రత్యేక గ్రూపుగా వుండాలనీ, కాంగ్రెసుపార్టీలో చేరదలచనీ మధ్యప్రదేశ్ శాసనసభలోని 14 మంది ఇండిపెండెంట్ సభ్యులు నేడునిర్ణయించుకున్నారు కాంగ్రెస్‌లో చేరకుండా వుండడం ద్వారా తమపై ఓటర్లిచ్చిన తీర్పుకు బద్ధులుగా నిలబడాలని నిర్ణయించామని వారు ప్రకటించారు.

గ్రోమికో సూచనపట్ల అమెరికాతిరస్కారభావం

జెనీవా, మార్చి 12

ప్రస్తుతం అణ్వాయుధాలులేని దేశాలు కేటికీకూడా అణ్వాయుధాలివ్వకూడదని పశ్చిమరాజ్యాలూ, సోవియటూ హామీ యివ్వాలని గ్రోమికో విరాస కార్యదర్శి యూథాంట్‌కి రాసిన లేఖలో చేసిన సూచన కొత్తదేమీ కాదని, అమెరికా ప్రతినిధి నేడు కొట్టిపారవేశారు గతంలో చేసిన ప్రతిపాదనలాంటిదే ఇది కూడా అని ఇతనన్నాడు

నిరాయుధీకరణ సమావేశంలో గ్రోమికో ఈ ప్రతిపాదన పెట్టవచ్చునని కూడా అనుకుంటున్నారు

అణ్వాయుధాలు లేని దేశాలకు అణ్వాయుధాలు అందజేయకూడదన్న ఒడంబడిక ఆలస్యంకావలసిన కారణం తెలియకపోవడం వల్లనే గ్రోమికో యూథాంట్‌కి రాసిన లేఖలో తెలిపారు

ప్రస్తుతం అణ్వాయుధాలు లేని దేశాలు ఆ ఆయుధాలను ఉత్పత్తి చేయకూడదనీ, ఇతర విధాలా వాటిని సమకూర్చుకోకూడదనీ, గ్రోమికో సూచించారు

"అణ్వస్త్ర రహిత దేశాల క్లబ్బు" ఏర్పడానికి ఈ మధ్య విరాస సర్వసభ్య మహాసభ చేసిన నిర్ణయం అర్థం ఇదే

మధ్య యూరప్‌లో అణ్వస్త్ర రహితమండలాన్ని ఏర్పాటు చేయడానికి, చెకోస్లావాకియాకు దూరప్రాచ్య, పసిఫిక్కు ప్రాంతాల్లో కూడా ఒక అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయడానికి, మధ్యటి ఆసియా, బాల్కన్, ఏడియాటిక్ ప్రాంతాలు దేశాలను కలిపి ఒక అణ్వస్త్ర రహిత మండలంగా ఏర్పాటు చేయడానికి, సోవియట్ అన్ని విధాల తోడ్పడగలదని గ్రోమికో తన లేఖలో తెలిపారు

"సమగ్ర సంపూర్ణ నిరాయుధీకరణే ఈనాటి ప్రధాన కర్తవ్యం ఈ కర్తవ్యం నెరవేరేందుకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరిచేందుకు సోవియట్ సర్వశక్తులూ కృషి చేస్తుంది"ని గ్రోమికో యూథాంట్‌కి రాసిన జాబులో మరొకసారి స్పష్టంచేశారు.

శక్తులూ ప్రయత్నం జరుగుతుందని హామీ యిస్తున్నాను.

అంతకు ముందు సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ పి సత్యమూర్తి ముఖ్య మంత్రికి స్వాగతం యిస్తూ, తమ సంఘం సామర్థ్యం శక్తిమేరకు, నిలాయితీలకు కట్టుబడి ఉంటామని తెలియజేశారు.

మొదటి జైనతీర్థంకరుని పాలరాతి విగ్రహం

ఇటా, మార్చి 12

జైనమత మొదటి తీర్థంకరుడైన ఆదినాథ ప్రభువు జీవప్రమాణ పాలరాతి విగ్రహాన్ని స్థానిక జైనదేవాలయంలో ప్రతిష్ఠాపించారు. ఈ ఉత్సవానికి దేశం నలుమూలలనుండి ఇరవై వేల మంది జైనులు హాజరయ్యారు.

సంజీవయ్య ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మనస్సు మార్చుకోవచ్చు" అని నేనన్నాను

"నేను మళ్లీ ఆలోచించాను అధిష్ఠానవర్గాన్ని సంప్రతించాను ఆ తర్వాత నా మనస్సు మార్చుకొన్నాను" అని శ్రీ సంజీవరెడ్డి ఎదురు ప్రశ్నించారు

అధిష్ఠానవర్గం ఆమోదించిందా?

శ్రీ అల్లూరి మంత్రివర్గంలో ఉండరాదన్న అంశానికి అధిష్ఠానవర్గం అంగీకరించిందా అని నే నడిగాను. ఈ ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డి జవాబు చెప్పలేదు

"ముఖ్యమంత్రిగా నా సహచరులను, నా యిష్టమొచ్చినవారిని ఎన్నుకోవడానికి నాకున్నది"ని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అయితే "మంత్రివర్గంలో చేరకుండా ఉండే హక్కుకూడా నా కున్నది"ని నేను చెప్పాను "జీవితప్రయాణంచాల పెద్దది. పదవులు తాత్కాలికమని మీకు, నాకు కూడా తెలుసు నీతి, నిజాయితీలు నిలిచి పోతాయి మన మేమనుకొన్నా, ప్రపంచ మేమనుకొంటున్నదో కూడ తెలుసుకోవాలి" అని నేను అన్నాను

ఈ సందర్భంలో ఒక విలేకరి జోక్యం కలిగించుకొని మీరు మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసే ప్పుడు సంజీవరెడ్డి అనుచరులలో ఒక్క బ్రహ్మానందరెడ్డినే తీసుకొన్నారు దా దానికి ఏమంటారని ప్రశ్నించాడు అప్పుడు పరిస్థితులు వేరని శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పారు.

నేను నిరాకరించినప్పటికీ మళ్ళీ సాయంత్రం ఆరుంటలకు మంత్రివర్గంలో చేరవలసిందంటూ వ్రాతపూర్వకంగా శ్రీ సంజీవరెడ్డి పిలిచారు అంగుకు నిరాకరిస్తూ వ్రాతపూర్వకంగానే నా నిర్ణయాన్ని తెలియజేశాను

పేరున్నటి కారణంగా అలాంటి పెద్దమనిషి నాకు తాత్కాలికమే ఎడే మంత్రివర్గంలో చేరడం మంచిదికాదని నేను నిర్ణయించుకొన్నాను జరిగిందానిబట్టి ఆ పెద్దమనిషి మనస్తత్వం ఎలాంటి దో ప్రజలు అర్థ చేసుకోగలరు

ప్రజలకు, కాంగ్రెసుకు నాయిష్టమొచ్చిన మార్గం ద్వారానే సేవ చేయదమ్ము నిశ్చయించుకున్నాను

విశాల ప్రాతిపదికపై మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయకపోవడానికి కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది. కాని ఇక ఒక ముగ్గురు మంత్రి వర్గం మాత్రమే వివిధ కారణాలవల్ల అభిప్రాయాలు కలవారికి ఇంగులో ప్రాతినిధ్యం లేదు.

ప్రతిష్ఠానికంటే చెప్పుకోగలిగినంత బలమున్నది అంగుల్ల మేము ఒకరితో మరొకరు కలసి వ్యవహరించాలని అధిష్ఠాన వర్గం కోరింది కాని పక్షపాత ధోరణి శ్రీ సంజీవరెడ్డి విడిచిపెటలేదు"

శ్రీ అల్లూరి ప్రకటన

పత్రికా విలేకరులతో ప్రసంగించుతూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తాను కాంగ్రెసుమండలి సభ్యుడుగా రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని చెప్పారు

రాజ్యసభకు తాను వెళ్ళడంలేదని కూడా శ్రీ సంజీవరెడ్డికి తెలియజేశానని శ్రీ అల్లూరి చెప్పారు

శ్రీ అల్లూరి 1960 జూన్ నెలలో కాంగ్రెసుమండలి సభ్యుడుగా ఎన్నికైనారు ఆయనకింకా నాలుగు సంవత్సరాల మూడు మాసాల కాలం ఈ సభ్యత్వం ఉంటుంది

రాజ్యసభకు సభ్యుడుగా శ్రీ అల్లూరిని నియమించడంలో తనకూ, శ్రీ అల్లూరికీ మధ్య వచ్చిన భేదాభిప్రాయాన్ని తొలగించుకోనందుకే శ్రీ సంజీవరెడ్డి శ్రీ అల్లూరికి నేడొక లేఖ వ్రాశారని తెలుస్తున్నది ఇద్దరు కూడా రాష్ట్ర రాజకీయాల్లో నే ఉండటం తనకు గానీ, శ్రీ అల్లూరికి గానీ మంచిదికాదని శ్రీ సంజీవరెడ్డి తన లేఖలో వ్రాసినట్లు తెలుస్తున్నది రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఇద్దరూ హైదరాబాద్‌లో ఉండటం మంచిదికాదని, అందువల్ల శ్రీ అల్లూరి ఢిల్లీ వెళ్ళిపోవాలని లేఖలో శ్రీ సంజీవరెడ్డి స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయంతో తాను ఏకీభవించడంలేదని శ్రీ అల్లూరి న్యూఢిల్లీ శ్రీ సంజీవరెడ్డికి జవాబిచ్చినట్లుకూడ తెలుస్తున్నది

శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీలో ఉండగా

వై. యస్. ఆర్. ప్రసాద్ (నల్లపల్లి రాజా): ఆరోగ్యం.

డాక్టరు లక్ష్మీనరసయ్య: మధ్య చిన్నతరహా పరిశ్రమలు

ఉపమంత్రుల్లో శాఖల విభజన ఇలా ఉన్నది:

ఎం. ఆర్. అప్పారావు: ఎక్సైజు, మద్యనిషేధం

పి. వి. నరసింహారావు: న్యాయ, సదాచార శాఖలు

ఆలపాటి వెంకట్రామయ్య: నగర పరిపాలన, గృహ నిర్మాణం

శ్రీమతి సదాలక్ష్మి: దేవదాయ, ధర్మాదాయ శాఖ

ఎ బలరామిరెడ్డి: వ్యవసాయం.

బి వి గురుమూర్తి: కార్మికవిభాగాలు.

పళ్ళంరాజు: అడవులు, పశుసంపద అభివృద్ధి, మత్స్య శాఖలు

డాక్టరు ఎం. చెన్నారెడ్డి: ప్రణాళిక శాఖ, పంచాయతీరాజ్

పి. వి. జి రాజు: విద్య, సాంఘిక విద్య.

ఏ. సి సుబ్బారెడ్డి: నీటిపారుదల, విద్యుచ్ఛక్తి

మీర్ అహమ్మద్ అలీఖాన్: బిల్లింగులు, గవర్నరు, హౌసెస్, లేవులు, పట్టణాల నీటిసరఫరాలు.

ఏప్రిల్ 15 విజయవాడ ఉప ఎన్నిక: మార్చి 20 లోగా నామినేషన్లు

హైదరాబాద్, మార్చి 12

విజయవాడ దక్షిణ నియోజకవర్గంలో ఏప్రిల్ 15 వ తేదీన ఉప ఎన్నిక జరుగుతుందని నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటన వెలువడింది

ఉప ఎన్నికలో పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను మార్చి 20 వ తేదీలోగా దాఖలు చేసుకోవాలని, స్క్రూటినీ 22 వ తేదీన అని, నామినేషన్ల ఉపసంహరణ 26 న అని ఆ ప్రకటనలో వుంది

ఫాసిస్టు చర్యలకు నిరసనగా పారిస్‌నగరంలో ట్రేడ్ యూనియన్ల సమ్మె

పారిస్, మార్చి 12

మొన్న శనివారంనాడు రహస్య సైనిక (ఫాసిస్) సంస్థ మూకలు జరిపిన బాంబు పేలుళ్ళలో దనిపోయిన ముగ్గురికి, గాయపడ్డవారికి సానుభూతి గానూ సైనిక సంస్థ దుర్మార్గపు నిరసనగానూ నేడు పారిస్‌లో వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాలు అరగంటసేపు సమ్మె ప్రకటించాయి

శాంతి మహాసభ ప్రారంభం కానున్న హాలుముందు ఈ పేలుడు జరిగిన విషయం పాఠకులకు విదితమే ఆల్జీర్స్‌లో నిన్న ముసిం జాతీయవాదులకు, ఫ్రెంచి సైనికులకు మధ్య జరిగిన ఘర్షణలో దనిపోయిన 89 సంవత్సరాల పాత్రికేయుడు జీన్ హుబ్బర్ట్ పోస్టీకి సానుభూతి సూచకంగా ఆల్జీర్స్‌లోని రెండు పత్రికలు నేడు వెలువడలేదు నిన్నటి ఘర్షణల్లో ఆల్జీరియాలో మొత్తం 15 మంది దనిపోయారు. 29 మంది గాయపడ్డారు

ఇదిలావుండగా ఆల్జీరియాలో శాంతి ప్రతిష్ఠాపనకు ఎలియన్ కోలో ఫ్రెంచి - ఆల్జీరియా అధికార ప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమై నేడు అయిదవ రోజు.

రాజ్యసభలో తనకు సభ్యత్వ సమస్యపైన తుదినిర్ణయం సంజీవరెడ్డికి తాను వదలివేయలేదని తన లేఖలో శ్రీ అల్లూరి ప్రస్తావించినట్లుకూడ తెలుస్తున్నది మంత్రివర్గంలో ఎవరెవరిని చేర్చుకోవాలన్న విషయంలో తుదినిర్ణయం చేసుకొన్నవలసినవారు శ్రీ సంజీవరెడ్డిగారేనని తాను ఫోనుద్వారా తెలియజేశానని అంతేకాని రాజ్యసభ సభ్యత్వం విషయంలో కాదనీ శ్రీ అల్లూరి తన లేఖలో చెప్పినట్లు తెలుస్తున్నది.

రాజ్యసభ సభ్యత్వంపై తుదినిర్ణయం తనకు శ్రీ అల్లూరి వదలేసినట్లు శ్రీ సంజీవరెడ్డి నిన్న చెప్పిన సంగతి అందరికీ తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ వ్యవహారాలపై చర్చలు జరిపేందుకు శ్రీ సంజీవరెడ్డి శ్రీ అల్లూరి నేటి సాయంత్రము శ్రీ సంజీవరెడ్డి ఆహ్వానం పైన కలుసుకొంటారు.

ఇంకేమీకు కావలసింది - క్షులాది చిన్న పరిశ్రమ దారులేకాని, కొద్దిమంది బడా పారిశ్రామికాధిపతులు కాగని కేంద్రమంత్రి శ్రీ మనుభాయి షా అన్నారు

కళాశీల సమ్మె

విజయనగరం, మార్చి 12

విశాఖపట్నం సమీపంలోని నెల్లిమర్లా చిట్టివలస జూట్ మిల్లులలోను ముప్రాలయాల్లోనూ, 20 నూనెమిల్లుల్లోనూ నేడు సుమారు వెయ్యిమంది కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఆయాతరగతి పనులకు వేతనాలరేట్లను పెంచాలని వీరు డిమాండుచేస్తున్నారు. జూట్ మిల్లులు, నూనెమిల్లులు, పేపర్ మిల్ మూతపడ్డాయి. పరిస్థితిని ఎగుమార్కెట్ సేందుకై మిల్లుల ప్రాంతాలకు, మేనేజ్‌మెంట్లు చర్యలు జరుపుకుంటున్నారు. సమ్మె ప్రశాంతంగా సాగుతుంది

పాలసీ పోయినది

యునైటెడ్ ఇండియా లైఫ్ ఎస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఎస్వనేడ్, మద్రాస్-1 వారిచే డా పి అక్కంపు, అలూరు (కర్నూలుజిల్లా) వారికి యివ్వబడిన పాలసీ నెం 191994 దు పోయినది ఒక నెం తొవల మా కొలాటి అత్యంత రమణు చేరనిచో తిరిగి దూస్లికేటు పాలసీ యివ్వబడును

కె బాలసుబ్రహ్మణ్యం,
జోనల్ మేనేజరు, మద్రాసు

విశాఖ మూవీస్ లిమిటెడ్

అల్లీపురం, మెయిన్‌రోడ్-విశాఖపట్నం-4

కంపెనీస్ యాక్టు 1956 లోని 269 సెక్షనుయొక్క 412 సెక్షను ప్రకారం నోటీసు

పైకంపెనీలోని అందరి మెంబర్లకు.

అసాధారణ సమావేశం యొక్క 88 మరియు 89 ఆర్టికిల్స్ లోని మార్పుల ప్రకారం 15-1-1962 నుండి పైకంపెనీకి మేనేజింగ్ డైరెక్టరుగా యం యస్ నారాయణను నియమించినట్లుగా కేంద్ర ప్రభుత్వము వారికి వారి అనుమతితో సంప్రదించడమైనదని తెలియజేయడమైనది.

(బోర్డు ఆఫ్ డైరెక్టర్సు అనుమతితో)
(సం) యస్. నరసింహారావు,
డైరెక్టరు
విశాఖ మూవీస్ లిమిటెడ్.

'ఎస్. జి. వో.లు సమస్య అర్థంచేసుకోవాలి'

ప్రభుత్వ సెక్రటేరియట్ ఉద్యోగుల సభలో ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 12

ఎస్ జి వోల సమస్యను యికముందు తాను సానుభూతితో పరిశీలించగలనని. గతంలో తాను కరుకుగా ప్రవరించటానికి నాటిపరిస్థితులు కారణమని ఆంధ్రముఖ్యమంత్రిశ్రీసంజీవరెడ్డి ఇక్కడ ప్రభుత్వ సెక్రటేరియట్ ఉద్యోగులుచేసిన సన్మాన సభలో అన్నారు ఎస్. జి వోలు తనను అర్థంచేసుకోవాలనిఅన్నారు అర్థికాభ్యుదయాన్ని సాధించి. ప్రజాస్వామ్యాన్ని బలపరచడం ప్రజలముందున్న కర్తవ్యమని ఆయన అన్నారు.

అధికారం స్వీకరించిన తరువాత శ్రీ సంజీవరెడ్డి మొట్టమొదట బహిరంగోపన్యాసం చేశారు, "మన ప్రియతమ జాతీయకవి ప్రధానమంత్రి చెప్పినట్లుగా పద్నాలుగు సంవత్సరాలు చాలా గడు సంవత్సరాలు"ని శ్రీ సంజీవరెడ్డి అన్నారు ఇంకా ఇలా అన్నారు: "ఎస్. జి వోలు సన్నిర్గం చేసుకోవాలి వారి సమస్యలను సానుభూతితో పరిష్కరిస్తాను గతంలో వారిపట్ల కఠినంగా ఉండటానికి నాటి పరిస్థితులే కారణం"

"కాంగ్రెసు అధ్యక్షుడుగా గత రెండు సంవత్సరాలలో నేను ఈవిశాల దేశం నలుమూలలా దూసిరావడానికి వీలు కల్గింది ప్రతి రాష్ట్రంలోనూ అనేక స్థానిక సమస్యలున్నాయి. కాని అన్నిటికంటే పైన అత్యంత శీఘ్రకాలంలో దేశాభ్యుదయాన్ని సాధించవలసి సమస్య ఉంది.

ఇందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉంటుంది మన యిరుగు పొరుగు దేశాలలో తల ఎత్తుతున్న అరాజక సందర్భం ఒక వైపున దూసూ, మరొక విషయంలో నత్తగుల్ల నడక సాగించజాలం

దేశంలో అనేక భాషలు, సంస్కృతులు ఉన్నప్పటికీ, దేశమంతా ఒకటే, దేశ ఐక్యత స్నేహపూర్వకభావం చాలా లోతైన పునాది కల్గివున్నాయి ఎవరికి వేర్పాటు తత్వాలను ప్రోత్సహించుతున్నారో వారు స్వవినాశనాన్ని తెచ్చుకుంటున్నారు.

ప్రభుత్వ జాతీయ పునర్నిర్మాణంలో ఉద్యోగులు చాల ప్రధాన పాత్రని నిర్వహించాలి కేవలం విశాల దృక్పథాన్ని సమావేశం ఫలప్రదమయ్యే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని కలిసికట్టుగా ఉద్యోగులు పనిచేయాలి ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించుతానని నేను హామీ ఇస్తున్నాను. ఈ సమస్యలను అర్థంచేసుకోడానికి, పరిష్కరించడానికి తాయ

ఆంధ్ర మంత్రుల శాఖల విభజన

ఆర్థిక మంత్రిగా బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికా మంత్రిగా చెన్నారెడ్డి, విద్యా మంత్రిగా పి. వి. జి. రాజు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 12

నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేసిన నూతన ఆంధ్రప్రదేశ్ మంత్రులమధ్య దిగువ విధంగా శాఖల విభజన జరిగింది

శ్రీ సంజీవరెడ్డి (ముఖ్యమంత్రి): సాధారణ పరిపాలన, పోలీసు, శాసనాలు రూపొందించడం, ఎన్నికలు, సాంఘిక సంక్షేమం, భారీ పరిశ్రమల నిర్మాణ శాఖలు

నూకల రామచంద్రారెడ్డి: వెన్యూ శాఖ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ జాగీర్ పరిపాలన, భూసంస్కరణలు, పునరావాసశాఖ మొదలైనవి

కాసు బ్రహ్మానందరెడ్డి: ఆర్థికశాఖ, వాణిజ్య పన్నులు, సహకారం.

పళ్ళంరాజు: అడవులు, పశుసంపద అభివృద్ధి, మత్స్య శాఖలు

డాక్టరు ఎం. చెన్నారెడ్డి: ప్రణాళిక శాఖ, పంచాయతీరాజ్

పి. వి. జి రాజు: విద్య, సాంఘిక విద్య.

ఏ. సి సుబ్బారెడ్డి: నీటిపారుదల, విద్యుచ్ఛక్తి

మీర్ అహమ్మద్ అలీఖాన్: బిల్లింగులు, గవర్నరు, హౌసెస్, లేవులు, పట్టణాల నీటిసరఫరాలు.

వై. యస్. ఆర్. ప్రసాద్ (నల్లపల్లి రాజా): ఆరోగ్యం.

డాక్టరు లక్ష్మీనరసయ్య: మధ్య చిన్నతరహా పరిశ్రమలు

ఉపమంత్రుల్లో శాఖల విభజన ఇలా ఉన్నది:

ఎం. ఆర్. అప్పారావు: ఎక్సైజు, మద్యనిషేధం

పి. వి. నరసింహారావు: న్యాయ, సదాచార శాఖలు

ఆలపాటి వెంకట్రామయ్య: నగర పరిపాలన, గృహ నిర్మాణం

శ్రీమతి సదాలక్ష్మి: దేవదాయ, ధర్మాదాయ శాఖ

ఎ బలరామిరెడ్డి: వ్యవసాయం.

బి వి గురుమూర్తి: కార్మికవిభాగాలు.

ANDHRA GYMKHANA, VIJAYAWADA.
GRAND EXHIBITION TENNIS MATCHES
On 25-3-1962 Sunday at 2-30 P. M.
N. FRASER (Wimbledon Champion) & JOHN FRASER (Australia) VS R. KRISHNAN (India's No 1) & NARESH KUMAR (India)
Rates: Reserved Rs. 20, Chair Rs. 10, Gallery Rs. 5
Accommodation very limited. For Advance booking apply Hony Secretary, Andhra Gymkhana Phone No 169.

కిళ్లీలకు, తాంబూలములకు

రూచి

సుగంధ ద్రవ్యసముదాయము.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
వానాకాని టిక్సు విజయవాడ - 2

అప్పు పొందండి

రెండు స్వంత పూచీమీద తిరిగి తీరిక అయిదా పద్దతిమీద చెల్లించే విధానంక్రింద రు 250/- నుండి రు 10 000 ల వరకు పొందండి వివరములకొరకు వ్రాయండి
KUBERA FINANCE (P Ltd (VAV) AMRITSAR

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి నేర్చుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి
INDIAN HOMOEOPATHIC COLLEGE (A P) JULLUNDUR CITY.

రు 200/- నుండి 300 ల వరకు సంపాదించండి

మీ భార్యలేకుండా మా స్పుత్నిక్ కడిగేయాములు, టెంపీకులు మొదలైన కాటికి మంచి కమీషన్ మీద ఆర్డర్లు బుక్ చేసి నెల నెలా పై మొత్తాలు సంపాదించండి ఉచిత కేటలాగుకు, మరిందులకు వ్రాయండి.
SPUTNIK CORPORATION (India)
103/C Fanaswadi Bombay - 2

కనుపించుటలేదు

గోరంట్ల నాగేంద్రం, వయస్సు 14 సం॥లు పొడుపాటి ఎదుపుతున్నాడు 14-2-62 నుండి కనుపించుటలేదు. పట్టియిచ్చినవారికి రు 100/-లు బహుమానం యివ్వబడును

నాయనా! నీకొరకు మనవాళ్లందరు దిగులుపడి మంచము పట్టినారు. నీవు వెళ్ళింది మొదలు నీకొరకు తిరుగుచున్నాము నీకు లోటు ఏమియులేదు. నీవు ఎక్కడ వున్నను వెంటనే రావలయును. లేనిచో నీ అడ్రసు అయినా తెలియపరచవలయును

పేర్ని నాగేశ్వరరావు,
నాగండ్ల (పోస్టు) వయా ఇంకోలు,
బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా

భారత దేశాన్నుండి నేపాల్‌కు ఆయుధాలు

నేపాల్ ఆరోపణలను గురించి లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

ఇండియానుండి ఆయుధాలను నేపాల్‌కు వెళ్ళనీయకూడదేది భారత ప్రభుత్వ విధానమని నేడు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

అయితే ఇండియా-నేపాల్‌ల మధ్య ఎట్టి అడ్డంకులులేని సరిహద్దు వున్నదని, చెప్పారు

ఇండియానుండి నేపాల్‌కు ఆయుధాలు కొనిపోకుండా అరికట్టడానికి అడ్డుకట్టడ గస్తీ కేంద్రాలు ఉన్నప్పటికీ ప్రజలు ఆ వైపునుండి ఈ వైపుకు వెళ్ళడానికి కొన్ని వందల దారులున్నాయని, అందువలన ప్రజలు వెళ్ళకుండా చేయడం సాధ్యమయ్యేపని కాదని అన్నారు

నేపాల్‌లోని కిళ్లోలం ప్రధానంగా స్థానికంగా జరిగినదేనని కూడా ఆయన అన్నారు

భారత ప్రభుత్వానికి సమాచారం అందినంతవరకూ ఇండియానుండి బహు తక్కువగా ఆయుధాలు నేపాల్‌కు వెడుతున్నాయనీ, జరిగిన కిళ్లోలమంతా ఆ దేశానికి సంబంధించినదేనని ఆయన అన్నారు

శ్రీ నెహ్రూ పి.యస్.పి సభ్యుడు శ్రీ వాడీపాయి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుకూ భారత వ్యతిరేక ప్రచారం నేపాల్‌లో హెచ్చుగానే జరుగుతున్నదన్నారు.

ఈ విధంగా ఇండియా నేపాల్ దేశాలు పరస్పరం నిందించుకోవడం మనకు యిష్టంలేదు. నేపాల్ పత్రికల్లో పడిన వార్తలను విచారించగా వాటిలో చెప్పినంతకి ఆధారమేమీలేనట్లు తేలిపోయింది. ఇండియానుండి ప్రజలు వెళ్ళి తమ పోలీసు కేంద్రాలపై దాడి చేస్తున్నారని నేపాల్ పత్రికలు ఆరోపించుతున్నాయి మాకు తెలిసినంతవరకూ ఇదేమీ నిజంకాదు. స్థానికంగా ఏవో జరుగుతున్నాయి వాటన్నింటి విషయమై గ్యారంటీగా మాటేమీ చెప్పలేము. అదీగాక వాటి విషయమై మాకు పెద్దగా సమాచారమూలేదు

శ్రీహేరుబాబువా. నేపాల్‌లోపట్టుబడిన ఆయుధాలుగాని, మందుగుండు సామానుగాని, భారతీయ తయారీ అని కనిపించినట్లు తయారీ అయినవని మీరు తెలిపే విషయాలేమైనా పట్టుబడ్డాయా?

శ్రీ నెహ్రూ; అలాంటి ఆరోపణ వారినుండివుంది కాని భారతప్రభుత్వం ఆ ఆరోపణలను నిరాకరించింది

పశ్చిమ బెంగాల్ స్పీకర్‌గా శ్రీ చంద్ర బాసు ఎన్నిక

ప్రతిపక్ష అభ్యర్థికి 91 ఓట్లు

కలకత్తా, మార్చి 12

పశ్చిమబెంగాల్ శాసనసభా స్పీకరుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కేశవ చంద్రబాసు ఎన్నికయ్యారు. డిప్యూటీ స్పీకరుగాకూడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అశుతోష్ మల్లిక్ ఎన్నికయ్యారు.

ప్రతిపక్షాల తరపున స్పీకరు పదానికి పోటీచేసిన శ్రీ అమర్ బాసు (ఫార్వర్డుబ్లాకు మార్క్సిస్టు) పోడిపోయారు

శ్రీ అమర్ బాసు పేరును ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ప్రతిపాదించారు కాంగ్రెసు అభ్యర్థికి 101 వోట్లు రాగా, ప్రతిపక్ష అభ్యర్థికి 91 వోట్లు వచ్చాయి శ్రీ మల్లిక్ డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

అంతకుముందు శాసనసభ సమావేశం కాగానే స్పీకరు ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందా అని ముఖ్యమంత్రి శ్రీ బి సి రాయిని శ్రీ జ్యోతిబాసు అడిగారు ఈ అంశంపై వివిధ పార్టీల నాయకులు చర్చించుకొని సాయంత్రం 5 గంటలకు పదిన్నర నిముషాల పాటు సభను వాయిదా వేయాలని శ్రీజ్యోతిబాసు సూచించారు

స్పీకరుగా ఎన్నికైన వ్యక్తి తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడం మంచి ప్రజాస్వామ్య సూత్రమని శ్రీ సిద్ధార్థ శంకర్ రే (ఇండి) సూచించారు

ఈ సూచన అన్నింటినికూడ డాక్టర్ రాయ్ నిరాకరించారు

ఎన్నిక ఫలితం ప్రకటించిన తర్వాత శ్రీ కేశవచంద్రబాసును డాక్టర్ రాయ్, శ్రీ జ్యోతిబాసు, హేమనాథ్ బాసు (ఫార్వర్డ్‌బ్లాకు), వాని భిట్టాచార్య (ఆర్. యస్ పి.) గార్లు కూడ అభినందించారు.

సభా ప్రతిష్ఠను నిలబెట్టుతానని స్పీకరు సభికులను హామీ ఇచ్చారు.

ముగ్గురి రాజ్యసభ సభ్యుల రాజీనామాలు

న్యూఢిల్లీ, మార్చి 12

రాజ్యసభలో ఇంతవరకూ సభ్యులుగా ఉన్న శ్రీమతి అనసూయా, శ్రీ బలరామిరెడ్డి, సర్దార్ జెల్‌సింగ్ లు రాష్ట్ర శాసనసభలకు ఎన్నికై, బెంగాల్, ఆంధ్ర, పంజాబ్ మంత్రి వర్గాల్లో సభ్యులైనందున వారి రాజీనామా పత్రాలను సభాధ్యక్షుడికి అందజేశారు వాటిని నేడు ఛైర్మన్ రాజ్యసభలో చదివారు.

యు. పి. మంత్రివర్గ నిర్మాణ సమస్యలు

పత్రికల్లోని వుకార్లపట్ల శ్రీ సి. బి. గుప్త కోపోద్రేకం

లక్నో, మార్చి 12

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్త నేడిక్కడ పత్రికల వారితో ముచ్చటించుతూ, తన నూతన మంత్రివర్గంలోని సభ్యులను నిర్ణయించి రేపు ప్రకటించగలనని చెప్పారు

నూతన మంత్రివర్గం మార్చి 14 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తుంది.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ గుప్తా సమాధానమిస్తూ గెలిచిన పాతమంత్రుల నందరినీ త్రోసిపుచ్చ దలచలేదనీ అనడంగా కొత్తవారిని ఎవరిని తీసుకోవాలనే విషయాన్ని గురించి ఆలోచించుతున్నానన్నారు

నూతన మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి అధిష్ఠాన వర్గంతో తాను సంప్రతించానని ఢిల్లీ పత్రికలు వ్రాసినందుకు శ్రీ గుప్తకు కోపం వచ్చింది

"మంత్రి వర్గాన్ని నిర్మించే బాధ్యత నాది లాల్ బహదూర్ శాస్త్రితో గాని, సంజీవరెడ్డితో గాని నేను సంప్రతించలేదు ఢిల్లీలో ఎలాటి నిర్ణయం జరగలేదు ముఖ్యమంత్రిగా నాకు కొంతమంది ఎవరితో పనిచేయాలో ఎవరిని నా మంత్రి వర్గంలోకి తీసుకోవాలో నిర్ణయించుకోలిగింది నేనే."

పత్రికలు లెంగాల్ ముఖ్యమంత్రి విషయమై ఇలాంటి పుకార్లే ఏ పత్రికలు ప్రకటించలేదా యు పి విషయమై వచ్చిన పుకార్లన్నీ పూర్తిగా పొరపాటు"

తోసిపోయిన మంత్రులను ఎవరినైనా నూతన మంత్రివర్గంలోకి తీసుకోనే విషయం అధిష్ఠానవర్గంతో ఆలోచించారా అని ప్రశ్నించగా, అలాంటిదేమీ జరుగలేదనీ, ప్రభుత్వాన్ని నడుపవలసింది తాను గాబట్టి ఒకరు చెప్పినట్టు చేసేవాడిని కాదని కోపంతో ఆయన అన్నారు.

డాక్టర్ కిట్టూకు వీడ్కోలు

ముఖ్యమంత్రి పదవిని విరమించిన సందర్భంలో

భోపాల్, మార్చి 12

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి నుండి విరమించిన డాక్టర్ కైలాస్ నాథ్ కట్టూ నేడు రాజీనామా తన స్వంత పట్టణమైన అల్లాహాబాద్‌కు పయనమై వెళ్ళారు.

విమానాశ్రయంవద్ద ఆయనకు వర్కర్ శ్రీ పటాస్కర్, నూతన ముఖ్యమంత్రి శ్రీ భగవంతిరావుమండ్లోయ్, ఆయన మంత్రివర్గ సహచరులు, అనేకమంది అధికారులు, అనధికార సభ్యులు వీడ్కోలు నిచ్చారు

పండిత రవిశంకర్ శుక్లా పదవి పోయిన తరువాత 1957 జనవరి 31 వ తేదీన డాక్టర్ కట్టూ మధ్యప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయ్యారు

ప్రభుత్వ శాఖలలో అనేక నియామకాలకు ప్రత్యేకోద్యోగులను నియమించటం కేరళ శాసనసభలో హోమ్ మంత్రి తెలిపారు

ఎక్సైజు పన్నుల్లో రాష్ట్రాలకు వాటావచ్చే సామాగ్రులు

న్యూఢిల్లీ, మార్చి 12

కేంద్ర ఎక్సైజు సుంకాలలో రాష్ట్రాలకు వాటాలువచ్చే 35 రకాల సామాగ్రులున్నాయి అందులో ముఖ్యమైనవి:

పంచదార, కాఫీ, తేయాకు, పుగాకు, కిర్సనాయిలు, రిఫైండ్ డీజిల్ ఆయిల్, కేపర్ టర్పెంటైన్ ఆయిల్, డీజిల్ ఆయిల్, ఫర్నేస్ ఆయిల్, అస్ఫాల్ట్, బిటూమిన్, వనస్పతి రంగులు, పెయింటు, ఎనామిల్, వార్నీషులు, లక్కా, సబ్బులు, మేకప్ టబులు, కాగితం, రేయాన, సిమెంటు, ఉక్కు గిన్నెలు, అల్యూమినియం, తుపాకులు, ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ఎలక్ట్రిక్ బ్యాటరీలు, పంకాలు, సైకిళ్ళు, ట్యూబ్ లైట్లు, మోటారుబళ్ళు, కాలిక్యాలు, సైలు విడిభాగాలు, ఎక్స్‌పోజ్ చేయబడిన సినిమాఫిల్ములు, అగ్గిపెట్టెలు వగైరా

రవాణా సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు

న్యూఢిల్లీ, మార్చి 12

ఏటా రూ. 9 కోట్లు చొప్పున రవాణా సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు గ్రాంటు యివ్వాలని ఆర్థిక పరిషత్ సంఘం సిఫారసు చేసింది దీని ప్రకారం ఆంధ్రకు ఏటా రు. 50 లక్షలు వస్తుంది.

సభలు - సమావేశాలు

గుంటూరు - 2 నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశాలు ఈ దిగువ విధంగా జరుగుతాయి.

తాడికొండ 14 వ తేదీ పగలు 12 గంటలకు (హాజరు కావలసిన గ్రామాలు - తాడికొండ, బండేపూడి, పెనుపరిమి, కొర్రపాడు, కాళమూరు, కొన్నలగడ్డ, లాం).

నల్లపాడు 18 వ తేదీ పగలు 12 గంటలకు హాజరు కావలసిన గ్రామాలు నల్లపాడు, ప్రేమచర్ల, విశ్వనాథపురం, గుండ్లపాలెం, తుళ్ళూరుపాలెం, ఆంగిరేడ్డిపాలెం, వెంకటాపురంపాలెం)

లాలాపురం - 18 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు (హాజరు కావలసిన గ్రామాలు - లాలాపురం, ఏటుకూరు, పాతూరు, బోబుర్నాయునుపాలెం చౌడవరం, ద్రోణంచుండూరు, కుర్నూపాడు, కొర్నిపాడు విజయపాడు, పుల్లడిగుంట, దాసరిపాలెం).

దిబ్రూగర్‌లో ఆటలమ్మ వ్యాధి

దిబ్రూగర్, మార్చి 12

ఆటలమ్మ జబ్బులవలన డిబ్రూగర్ జిల్లా విద్యాసంస్థ లన్నింటిని రెండు వారాలపాటు ఈ రోజు నుండి మూసివేశారు మునిసిపాలిటీవారు హోటళ్ళను, ఈ రోజు నుండి 15 రోజులు మూసివేయమని ఉత్తర్వులు చేశారు రేపటినుండి పట్టణం వెలుపల ప్రత్యేక వార్డులను తెరుస్తారు

ఆక్సాయ్‌రోడు చైనాకు కాలుకిచ్చే సమస్య

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18

లడక్, మాక్ మాహన్ రేఖవరకూ వున్న తిరిగిన ప్రాంతాలపై భారత దేశ సార్వభౌమ హక్కును చైనా గుర్తించే సమయంలో ఆక్సాయి చిన్ రోడ్డును చైనా వారి ఉపయోగం కోసం కాలుకిచ్చడానికి భారతప్రభుత్వం అంగీకరించినదన్న వార్తలో ఎలాంటి సత్యం లేదని నేడు ప్రధాని నెహ్రూ లోక్ సభలో తెలియజేశారు.

చైనా సరిహద్దు సమస్యపై వచ్చిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ, అమెరికా పత్రిక వాషింగటన్ పోస్టుకు తానయిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పినట్టువచ్చిన వార్తను ప్రస్తావించారు

ఆక్సాయిచిన్ రోడును పౌర ప్రయోజనాల కోసం చైనావారు ఉపయోగించుకోవడానికి చైనా వారికి తాను ఏ డాగ్నిరి క్రిందట ప్రతిపాదన చేసినట్టు నిజమే నన్నారు

ఆ ప్రతిపాదనను అప్పుడే చైనా ప్రభుత్వం నిరాకరించినదనీ, అందువలన ఆ ప్రతిపాదన యిప్పటికున్నదా లేదా అనే సమస్య ఉదయించదనీ శ్రీ నెహ్రూ తెలిపారు

అయితే, ఆ ప్రతిపాదన ఇప్పుడు ఏ రూపంలో మరల రాలదో తాను తెలుపలేనన్నారు తమ ప్రతిపాదన యింతకు ముందు నిరాకరించబడింది గాబట్టి యిప్పుడు మరుదనుండిఅలాంటి ప్రతిపాదన ఏమీ లేదన్నారు

కేరళ మంత్రివర్గ భవిష్యత్తు

లోక్‌సభలో వాయిదా తీర్మానం తోసివేత

న్యూఢిల్లీ, మార్చి 18

ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు యిచ్చిన తీర్పు దృష్ట్యా కేరళలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెసు - ప్రజాసోషలిస్టు కూటమి మంత్రివర్గ భవిష్యత్తును గురించి చర్చించాలని నేడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎకె గోపాలన్ ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కాని స్పీకరు ఆ తీర్మానాన్ని చర్చకు తీసుకొనేందుకు నిరాకరించారు

శ్రీ గోపాలన్ తమ ప్రతిపాదనలో ఇలా తెలిపినట్టేశారు:

కేరళలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో పోలైన వోట్లు, గెల్చిన సీటు దృష్ట్యా ఫలితాలను సమీక్షించడంలో ప్రభుత్వం విఫలమైంది

ఈ ఫలితాలను బట్టి కేరళ ప్రస్తుత ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది, అది ఇంకా అధికారంలో ఉండటం అంటే రాజ్యాంగ చట్ట సూత్రాలకు, పార్లమెంటరీ విధానానికి విరుద్ధం.

శ్రీ గోపాలన్ తన ప్రతిపాదనలోని అంశాలను వివరించిన వెంటనే ప్రధాని నెహ్రూ ఆగ్రహావేశంతో నిరసన తెలుపుతూ శ్రీ గోపాలన్ ప్రస్తుత పరిస్థితిని వినియోగించుకొని తమ సిద్ధాంతాలను, తమ పార్టీ సిద్ధాంతాలను చాలా అధ్వాన్నంగా మలిచే విధంగా ప్రచారం చేసుకొంటున్నారన్నారు.

శ్రీ గోపాలన్ తమ ఆరోపణలను పునరుద్ఘాటించారు కేరళ ఎన్నికల ఫలితాలను ప్రభుత్వం గమనించలేదని అన్నారు దీనికి శ్రీ నెహ్రూ తిరుగు జవాబు యిస్తూ, "మేము వాటిని గమనించాం మేము ఒక నిర్ణయానికి వచ్చాము అది దృఢమైన నిర్ణయం కాని దీనికి ఈ వాయిదా తీర్మానానికి ఏమిటి సంబంధం? అని అన్నారు.

శ్రీ గోపాలన్: ఆదృఢ నిర్ణయం ఏమిటో చెప్పండి.

దీనికి శ్రీ నెహ్రూ చెప్పిన సమాధానం కాంగ్రెస్ సభ్యులు శ్రీ గోపాలన్ పై చేసిన గందరగోళంలో వినపడలేదు "సభ్యుడు మాట్లాడే విధానం చాలా అప్రతిష్ఠాకరంగా ఉంది" అని నెహ్రూ అన్న ఒక్క మాట మాత్రమే వినపడింది

అంతట స్పీకరు మాట్లాడుతూ, ఈ విషయాన్ని చర్చించాలంటే శుక్రవారం రామ్మనోహర్ లోహియా సభ ఉంది. పడదోయదలిచే రాష్ట్రప్రభుత్వాన్ని అనేక కారణాలవలన పడదోయవచ్చును ఇది లోక్ సభలో వాయిదా తీర్మానం తేదగిన విషయంకాదు

"పెద్దషాహుకారుగా" తిరిగే మోసగాడు

పట్టుకొనడానికి మద్రాసు పోలీసుల ప్రయత్నం

మద్రాసు, మార్చి 12

ఉత్తర దేశంలో నేడొక పెద్ద వ్యాపారప్రముఖుణ్ణి అని చెప్పుకుంటూ దక్షిణ భారతదేశంలో అనేకమంది వ్యాపారులను, ముఖ్యంగా ధాన్యం వ్యాపారులను మోసగించిన ఒక మధ్య వయస్కుడైన వ్యక్తికొరకు మద్రాసు స్పెషల్ బ్రాంచి పోలీసువారు వెదుకుతున్నారు.

దొంగరైల్వే రసీదులను తీసుకొని వ్యాపారస్థులదగ్గరకు పోయి తమకు రైల్వేలో సరుకొచ్చిందని ఆ సరుకును అమ్మి ఈ రైల్వే రసీదులను వారికిచ్చేవాడు ఇవి దొంగరసీదులని తెలుసుకొనకముందే అతను మరో పట్టణానికి "తన వ్యాపారం" నిమిత్తం వెళ్ళేవాడు ఇతను ఇంగ్లీషు హిందీ బాగా మాట్లాడగలడని, అంతే కాదుగూ, పొట్టిగాని ఆకారంలిగి, సుమారు 41 సం॥ వయస్సు కలిగివుంటాడని పోలీసులు తెలుపుతున్నారు.

ఫ్రెంచి - అల్జీరియా సంప్రతింపులు

అన్నిసమస్యలు తీరిపోయాయట

ఎవియాన్, మార్చి 12

ఫ్రెంచి, అల్జీరియా ప్రభుత్వాల మధ్య ఎవియాన్‌లో జరుగుతూన్న సంప్రతింపులు రేపు శుభప్రదంగా సమాప్తమవుతాయని నేడక్కడ అనుకొంటున్నారు

ఈ వేళ సన్నలు సుకీర్తంగా సాగాయి. తీరిపోయినవి తీరిపోగా ఇంతవరకు మిగిలిన చిక్కులన్నీటినీ, నేటి సమావేశంలో తొలగించుకున్నారని సమాచారం తెలుపుతున్నారు నేటి సమావేశంలో వాతావరణం అద్భుతంగా ఉన్నదని కూడా తెలిపారు.

ఈ వేళ గతికూడా సమావేశం జరపాలని మొదట అనుకొన్నారు కాని, ఉభయ పక్షాల ప్రతినిధులూ బాగా అలసిపోయి ఉండడంవల్ల, ఆ ప్రయత్నం మానుకున్నారు

ఈ సంప్రతింపులు ఎవియాన్‌లో పోయిన బుధవారం ప్రారంభమయాయి

పిప్లానీ విద్యుత్ కార్మికుల సమ్మె విరమణ

భోపాల్, మార్చి 12

ఇక్కడికి సమీపంలో పిప్లానీ వద్దనున్న భారీ విద్యుత్ కర్మాగారంలో పనిచేసే కార్మికులు 48 గంటల నుండి కొనసాగించుతున్న సమ్మెను నేడు విరమించారు

ఈ కర్మాగారం కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన నడుపబడుతున్నది.

నెహ్రూ హామీ

సమ్మె చేస్తున్న కార్మికులు మేనేజిమెంటు వారిచ్చిన హామీలను, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూగారు వ్రాసినలేఖను గురించి ఆలోచించి తరువాత సమ్మె విరమించవలెనని నిర్ణయానికి వచ్చారు

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పాకిర్ అలీఖాన్ కు ప్రధానమంత్రి ఒకసంక్షేపంగా పంపుతూ "కార్మికుల ప్రతినిధికి వెంటనే సమ్మెవిరమించుకోవలసినదిగా నా సలహా అని తెలియజరచండి వారికున్నటువంటి కారణాలను గురించి తప్పకుండా విచారించడం జరుగుతుంది నా విషయానికు నేను ఈ విషయంలో కొంతశ్రద్ధ చూపుతాను" అని తెలియ పరచారు.

మద్రాసు రాష్ట్ర లలితకళా ఎకాడమీ

మద్రాసు, మార్చి 12

మద్రాసు రాష్ట్ర లలితకళా ఎకాడమీ. ఈ రోజు మంత్రి శ్రీ సుబ్రమణ్యం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో మాట్లాడుతూ ఆయన ఈ ఎకాడమీవారి కృషివలన ప్రపంచ లలితకళా లోకంలో తమిళనాడుకు స్థానం ఏర్పడవలెనే ఆశాభావం ప్రకటించారు. మద్రాసు ప్రభుత్వం తరపున ఈ ఎకాడమీ ఆశలోపాలవలన క్షీణించిపోకుండా చూస్తామని హామీ యిచ్చారు.

హింద్ మజ్దూర్ సభ అ.భా. మహాసభ

కోయంబత్తూరులో

కోయంబత్తూరు, మార్చి 11

హిందుమజ్దూరుసభ అఖిలభారత మహాసభ మే 5 వ తారీఖునుండి యిక్కడజరుగుతుందనికోయంబత్తూరు జిల్లా ఓక్సెలో కార్మిక యూనియన్ కార్యదర్శి శ్రీ నిన్నాదొరై అన్నారు. ఈ మహాసభకు దేశమంతటినుండి ఒక వేయిమంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

పశ్చిమ ఇరియన్ సమస్యను గురించి చర్చించేందుకు డచ్చి మంత్రివర్గం సమావేశమయింది.

రాజలక్ష్మి పిక్చర్స్ వారి
"దీనికంతకూ కారణం ఈకుర్రవాడే - సహా" అంటున్నాడు కసాయి ఖైదీ దుర్గారాయుడు. చూడండి రాజనాల తన పాత్రలో ఎలా జీవించిందీ
ఖైదీ కన్నయ్య
MOULIS

కళ్లుచెదిరే, ప్రకాశవంతమైన, మంచువంటి తెల్లని దుస్తులు!
కొనండి
టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును
TEL SISTA 5-SG 147 BN

నెరసిన శిరోజాల గురించి చింతించ నక్కర్లేదు
హెయిర్ ఆయిల్‌గా లూమ్ మీరు వాడితే చాలు
పోర్ట్ పేటెంట్ అండ్ ట్రేడుమార్కు వారు:
ఎస్.ఎస్. ఇంకబీ వారు, అహమదాబాద్ (రాజపథం)
ఏజెంట్లు: పి. నరోత్తమ్ అండ్ కం., బొంబాయి 2
ఏజెంటులు: మెస్సర్స్ గుండు అక్కిరాజు & సన్స్, భీమవరం

జ్యోతి కిరసనాయిలు
చాలాకాలం, కాంతివంతంగా, పరిశుభ్రంగా కాలుతుంది.
సాధారణ కిరసనాయిలు
జ్యోతి కిరసనాయిలు
జ్యోతి బ్రాండ్ పేటెంటు కిరసనాయిలు మీకు దొరికిన బ్రాండ్ కన్నా ఎక్కువ ఖరీదు అధిక వుష్ణమ నిచ్చును.
ఎల్లప్పుడూ జ్యోతి కిరసనాయిలనే వాడండి.
• కొంతమంది పరిజ్ఞానము చేయబడినది — అది ఎక్కువగా మంచి శక్తి మరియు ఎక్కువ కాలం నిలచి వుండే శక్తి కలిగియుండును.
• ప్రస్ఫుటమగునంతటి—అందుచే గొట్టాలు, బర్నర్లు సాఫవవు
• పొగరాదు—అందుచే గృహిణులు మెచ్చే పాత్రలు, లాంపులు పొగరాకపోవు.
• వాసన లేదు—అవస్యకరమగు పొగరాదు.
జ్యోతి బ్రాండ్ మేలురకపు కిరసనాయిలు ప్రతిచోట సిద్ధముగా లభించును.
ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్
భారత ప్రభుత్వపు సహకారంతో ఒక సంస్థ
రిజిస్టర్ ఆఫీసు కిషన్ కాదమిక్ రోడ్డు, బొంబాయి 36 డిల్లీ
జ్యోతి కిరసనాయిలు

సంగీత కళాప్రియులకు సదవకాశం
శ్రీ లక్ష్మీటాకీసు విజయవాడలో 18-3-62 తేదీ ఆదివారం ఉదయము 9 గంటలకు.
విశాలాంధ్ర అంతటా విజయవిహారంచేస్తూ ప్రేక్షకులను ఎరపరిచిన
N.A.T. వారి
"గులేబకావళికథ" చిత్రములోని పాటల పోటీ జరుపబడును
గాయని, గాయకులందరు పాల్గొనవచ్చును ప్రవేశరుసుదిరము పోటీలోపాల్గొనుప్రతి ఒక్కరికీ మూడుపాటలు పాడుటకుమాత్రమే అవకాశమివ్వబడును పాడదలచినవారు ఆర్కెస్ట్రా లేకుండానే పాల్గొనవచ్చును స్వంతి ఆర్కెస్ట్రా తెచ్చుకున్నచో అభ్యంతరములేదు పోటీలో నెగ్గినవారికి ప్రథమ, ద్వితీయ బహుమానములు కళాకోవిదుల నిర్ణయప్రకారము ప్రేక్షకుల సమక్షములో సగౌరవ పురస్సరముగా నొసంగబడును. 17-3-62 తేదీ సాయంత్రము 7 గంటలలోపుగా పోటీలో పాల్గొన దలచువారు తమ పేర్లను శ్రీ లక్ష్మీటాకీసులో యివ్వవలయును ఇతర వివరములకు శ్రీ లక్ష్మీటాకీసు మేనేజరు గారితో సంప్రదించవలయును
ఇట్లు,
శ్రీ లక్ష్మీటాకీసు, విజయవాడ.
1-4-62 ఆదివారం ఉదయం గుంటూరు హరిహరమహల్‌లో జరుగును
TARAKA

To Know The Programme of The C P. S. U.!
(Adopted in 22nd Congress)
To Have An Idea on Communist Society!
Please Buy Your Copy To Day!
"THE ROAD TO COMMUNISM"
About 650 Pages. Price Rs. 1-50
(Postage 1-40 Extra.)
Available at:
Visalaandhra Publishing House,
VIJAYAWADA - 2

సంపాదకవర్గం: మోదూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు ఎటుకూరి బలరామమూర్తి విశాలాంధ్ర ఎడిటోరియల్ కమిటీ తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చుపింటర్సు, విజయవాడ - 4.